

16వ పేజీలో...

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే సాధ్యం..

సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 04, జూన్ 2025 | 16 పేజీలు


## జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశం..

# అవును ఆ ముగ్గురూ.. ఒక్కటయ్యారు

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త ;** శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఎవరికి వారు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్న మంత్రులు ఒకేసారి ఒకే వేదికపైకి వచ్చి చేతులు కలిపి...సంతోష వధనాలతో ఫోటోలకు దర్శనమిచ్చిన దృశ్యం జిల్లాలోని రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చినీయాంశంగా మారింది. జిల్లాలోని ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి సర్వే, రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో ఆ ముగ్గురు మంత్రులు కలిసి పాల్గొనడం కాంగ్రెస్ వర్గాలలో సైతం కలవర పెట్టింది. ఈ వింత దృశ్యాన్ని చూసిన అవును...ఆ ముగ్గురూ ఒక్కటయ్యారా ? మను షులు కలిశారు కానీ,వారి మనసులు కలిశాయా అం టూ సభలో పాల్గొన్న వారు చర్చించుకోవడం కొసమెరుపు.



2వ పేజీలో...

జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ముగ్గురు కలిసి ఓకే వేదికపై పాల్గొనడం ఒకటి,రెండూ సందర్భాలు మినహా ఏడాదిన్నర కాలంలో ఎప్పుడూ జరగలేదు. సీతారామ,వైరా ప్రాజెక్ట్ ల కార్యక్రమాల్లో మాత్రమే కలిసి పాల్గొన్నారు.అటు తర్వాత ముగ్గురూ మంత్రులు కూడా ఎవరి కార్యక్రమాలు వారే నిర్వహిస్తూ పోతున్నారు.దింతో ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలు సైతం వర్గాలుగా విడిపోయారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఈ ముగ్గురు నేతలే కీలకపాత్ర పోషించారు.ఉమ్మడి జిల్లాలో ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి అసెంబ్లీ,పార్లమెంట్ స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీని మట్టి కరిపించి అసెంబ్లీ,పార్లమెంట్ స్థానాల్లో విజయ దుందుభి మోగించారు.ఈ ముగ్గురిలో ఒకరికి డిప్యూటీ సీఎం పదవి లభించగా,మరో ఇరువురు రాష్ట్ర క్యాబినెట్ లో స్థానం సంపాదించుకున్నారు. అటు తర్వాత ఏమైందో, ఏమో కానీ మంత్రులు ఎవరికి వారు తమ కార్యక్రమాలను నిర్వహిస్తూ పోతున్నారు.



2వ పేజీలో...

## అత్యంత పారదర్శకంగా.. భూ భారతి చట్టం

### డిప్యూటీ సీఎం, మంత్రులు తుమ్మల, పొంగులేటి

**ఎర్రుపాలెం జూన్3 ప్రభాతవార్త**

రైతులకు వ్యవసాయ రంగానికి మేలు కలిగించే అత్యంత పారదర్శక చారిత్రాత్మక చట్టం భూభారతి!! 2025 అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూభారతి సర్వే రెవిన్యూ సదస్సుల కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ప్రారంభించారు. సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో కనీసం నక్ష లేని 413 గ్రామాలలో రైతాంగం ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఇటువంటి

అసైన్మెంట్ కమిటీలను తిరిగి అమలు

ప్రజలకు ఉపయోగమైన చట్టాల అమలే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

సంక్షేమ పథకాలు అర్హులకు అందించాల్సిన బాధ్యత అధికారులదే

ఖరీఫ్ ప్రారంభానికి ముందే రైతు భరోసా

నాలుగు రోజుల్లో 3556 మంది గ్రామ రెవిన్యూ అధికారుల నియామకం

ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చడమే లక్ష్యం

## విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు

జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 16లో







## అవును... ఆ ముగ్గురూ ఒక్కటయ్యారు!

(మొదటి పేజీ తరువాయి..)

ఈ పరిస్థితులు చూసిన కాంగ్రెస్ కార్యకర్తలు సైతం ఆందోళన చెందుతున్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తీవ్ర నిర్బంధాలకు గురై అక్రమ కేసులు...జైళ్ల పాలైన తమకు నేతల మధ్య ఎవరికి వారే యమునా తీరులా వ్యవహరించడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలకు సైతం మింగుడు పడటం లేదు. అలాగే నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ ముగ్గురు నేతల మధ్య సఖ్యత లేకపోవడం తో వాటి పంపకం జరగలేదు. ప్రధానంగా భద్రాచలం దేవస్థానం పాలక మండలి, కొన్ని మార్కెట్ కమిటీల నియామకం ఇతర నామినేటెడ్ పోస్టుల సైతం పంపిణి లో జాప్యం జరుగుతోంది. ఈదశలో ముగ్గురు మంత్రులు ఒకే వేదికపై అభివాదం చేస్తూ కనిపించడం కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్ నింపినట్లైంది. మంత్రులు ఇలా కలిసిమెలిసి గ్రూప్ లకు తావు లేకుండా ఒకే తోవలో నడుచుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే పేర్కొంటున్నారు. మనసులు కలిసినట్లుగా ముగ్గురు మనసులు కూడా కలవాలని అప్పుడే ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ లో గ్రూప్ లు ఉండవని... ఎన్నికలు ఏదైనా కాంగ్రెస్ దే గెలుపు అంటూ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# అత్యంత పారదర్శక చారిత్రాత్మక చట్టం భూభారతి

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామాలను సర్వే చేయించి రైతుల భూములకు హద్దులను నిర్ణయించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రికార్డులను తయారుచేస్నేందుకు గాను భూభారతి సర్వే ప్రాజెక్టు కింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. 1950, 1971, 1973 కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలోనే చేసిన, తెలంగాణ టెనేన్సీ ఆక్ట్, ఆర్ ఓ ఆర్ భూ సంస్కరణల చట్టాలతో నిరుపేదలకు రైతంగానికి మేలు జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేటి పాలకులు తీసుకువచ్చిన ధరణి చట్టంతో అనేక సమస్యలు రైతులు ఎదుర్కొన్నారని భూపరిమితికి మించి అనర్హులకు పట్టాలను మంజూరు చేసి తిరిగి సవరించేందుకు వీలు లేకుండా చట్టాన్ని చేశారని భట్టి విక్రమార్క అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ధరణి చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టాన్ని తీసుకు వస్తామన్న ఆలోచనలకు పూర్తి పారదర్శకమైన రీతిలో చరిత్రలో మణి మాణిక్యంగా నిలిచేలా భూభారతి 2025 చట్టాన్ని తీసుకువచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా క్షేత్రస్థాయిలో పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల భూములను సర్వే చేయడం ద్వారా సరిహద్దులను నిర్ణయించి ఓ భరోసాను కల్పించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజల సంక్షేమానికి ప్రజలకు అవసరమైన చట్టాలను మాత్రమే ప్రజా ప్రభుత్వం చేస్తుందని, ఇటువంటి చట్టాలలో భూభారతి అత్యంత ప్రాధాన్యమైందని అన్నారు.

భూభారతి చట్టం ద్వారా ప్రతి ఏడాది రెవిన్యూ సదస్సు లను నిర్వహించి గ్రామంలోని భూముల క్రయవిక్రయాలు, ఇతర సమస్యలను పరిష్కరించే దిశగా రికార్డులను గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచనున్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భూ సంస్కరణల ద్వారా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాల భూమిని పేద వర్గాలకు అసైన్ చేయడం జరిగిందని, గత పాలకులు ఈ భూములను పార్ట్!! బీలో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేసారని, ప్రస్తుతం ఈ చట్టం ద్వారా సదరు హక్కుదారులకు న్యాయం కలిగేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రతి రెవెన్యూ సమస్యకు అధికారుల పరిధిలోనే పరిష్కారం లభించేలా ఈ చట్టం రూపకల్పన చేయబడిందన్నారు. అలాగే గతంలో ఉన్న విధంగా ప్రతి నియోజకవర్గ పరిధిలో అసైన్మెంట్ కమిటీలను తిరిగి పునరుద్ధరించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ గ్రామంలో ఉన్న భూమి కంటే అదనపు భూమికి పట్టాలు ఇవ్వడం జరిగిందని దీనివల్ల ప్రభుత్వం పై ఆర్థిక భారం పెరిగిందన్నారు. భూభారతి చట్టం అమలు వలన ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, పారదర్శకమైన నికార్సైన రికార్డులు తయారు చేయడం వలన రైతాంగానికి మేలు జరగనున్నదని తుమ్మల పేర్కొన్నారు. భూ రికార్డుల నిర్వహణకు సంబంధించి రైతుల నుండి యజమానుల నుండి కొంత రుసుము టోకెన్ అమోంట్ గా తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా 36 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ కింద చెల్లించడం జరిగిందని, అలాగే ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేస్తామని తుమ్మల తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన నాలుగు లక్షల 50 వేల ఇండ్లను అర్హులైన పేదలకు అందేలా అధికారులు చూడాలని తుమ్మల ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను పరిశీలించి పారదర్శకమైన భూభారతి చట్టాన్ని తయారుచేసి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని 413 గ్రామాలలో సరైన భూ రికార్డులు నక్షాలు లేవని వీటిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు గ్రామాలను ఎంపిక చేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రముఖ కంపెనీలతో సర్వే చేస్తున్నామని, ఆ గ్రామాలలో ములుగుమాడు ఒకటి అని పొంగులేటి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం 25 లక్షల ఎకరాలను పేద వర్గాలకు అసైన్ చేసిందని, అటువంటి భూములను గత పాలకులు ధరణి పేరుతో లక్షల ఎకరాలను అక్రమార్కులకు కట్టపెట్టారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తులను పరిశీలిస్తామని అర్హులైన హక్కుదారులకు హక్కులను కల్పించే దిశగా చర్యలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ఎటువంటి ఖర్చు లేకుండా క్షేత్రస్థాయిలో గ్రామాలలోని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు పేదల పక్షాన భూ భారతి చట్టం చుట్టంగా పనిచేస్తుందని అన్నారు. ఆగస్టు 15లోగా భూమి సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని రైతుల ప్రజల భూములకు భద్రతతో కూడిన భరోసాను కల్పిస్తామని పొంగులేటి తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూధార్ కార్డును దీనికి సంబంధించిన వివరాలతో అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గ్రామాలలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఒక్కొక్క రెవిన్యూ గ్రామానికి గ్రామ రెవిన్యూ అధికారి నియామకం చేపట్టడం జరుగుతుందని, దీనిపై క్యాబినెట్ ఆమోదం లభించిందని నాలుగు రోజుల్లో 3556 మంది గ్రామ రెవిన్యూ అధికారులను నియమిస్తున్నట్లు పొంగులేటి వెల్లడించారు. సి సి ఎల్ ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూమి సర్వే నెంబర్లలలో రెండు కోట్ల వరకు సబ్ డివిజన్లు ఉంటే 40 లక్షల వరకు మాత్రమే భూమి మ్యాపులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని భూముల క్రయవిక్రయాలకు తప్పనిసరిగా మ్యాపులను గత చేయాలని నిర్ణయించడం జరిగిందని ఇందుకు గాను రాష్ట్రవ్యాప్తంగా లైసెన్స్ కలిగిన సర్వేయర్లు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద ములుగు మార్గంలో చేపట్టే భూ సర్వే కీలకమైందని, దీని ద్వారా వచ్చే ఫలితాలతో రాష్ట్రవ్యాప్తంగా భూ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలో జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ వైరా ఎమ్మెల్యే మాలోత్ ర్నాదాస్ నాయక్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ జెడి ప్రసన్నలక్షి ్మ, ఏడి శ్రీనివాసులు, ఆర్ అండ్ బి ఎస్ ఇ యాకూబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఆర్డిఓ నరసింహారావు, తాసిల్దార్ ఉషా శారద తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు చేపట్టాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోసీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతి రాజ్, డిఆర్డీఓ, విద్యా, ఆర్‌డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల అధికారులు, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ..జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సి న చర్యలు, జాగ్రత్తలను గురించి వివరించారు. వ్యాధి. ప్రబలిన తదుపరి చికిత్స లు చేయడం కంటే వ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యలు చాలా ముఖ్యమని తెలిపారు. వానాకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఎప్పటికప్పుడు అన్ని.పరీక్షలు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో అన్ని వ్యాధులను అరికట్టవచ్చని ఇందుకు గాను ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబం తప్పని సరి డ్రై డే పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ వల్ల దోమలు వ్యాప్తి జరుగుతుందని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,జూన్3,ప్రభాతవార్త:



ఈ నెల 14న జిల్లాకోర్టులో తలపెట్టిన జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు తదితర కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాజీ పడదల్చిన వారు సంబందిత పోలీస్‌స్టేషన్‌లో గాని, కోర్టులో గాని సంప్రదించి కేసులను రాజీ చేసుకొని ప్రశాంతమైన జివితాన్ని గడుపాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, జిల్లా కోర్టు కార్యనిర్వహణ అధికారి క్రాంతికుమార్, డిఎస్పి తిరుపతిరావు, సైబర్ డిఎస్పి శ్రీనివాస్, సిఐలు, ఎస్సైలు, ఎక్సైజ్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో లాభసాటి వ్యవసాయం

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్3,ప్రభాతవార్త:



నాణ్యమైన విత్తనాలతో లాభసాటి వ్యవసాయం సాగు చేయవచ్చని మల్యాల కెవికె కోఆర్డినేటర్ మాలతి అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో ఏడిఏ శ్రీనివాసరావుతో కలసి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన వరి, పెసర విత్తనాలను ఐదు మండలాల రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాల సాగును ఎంచుకోవడం వలన ఆర్థిక ప్రయోజనం పొందుతారన్నారు. రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి భూసారాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## కోట్లల్లో టోకరా పెట్టిన జ్యూయలరీషాప్ యజమాని

-లబోదిబో మంటున్న బాధితులు

-ఆస్తులను విక్రయించి ఉడాయించిన వ్యాపారి

-న్యాయం చేయాలంటూ బాధితుల ఆవేదన

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

అమాయక ప్రజలను ఆసరా చేసుకొని కోట్లలో వసూలు చేసి పరారైన జ్యూయలరీ షాప్ యజమాని ఉదాంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల జిల్లాకేంద్రంలోని ఒ బిల్డర్ ప్రజల నుండి డబ్బులు దండుకొని కోట్లలో అప్పులు చేసి పరారైన సంఘటన మరువకముందే జిల్లాలో మరో సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఓ జ్యూయలరీషాప్ యజమాని జ్యూయలరీ వ్యాపారం చేస్తూ బంగారు ఆభరణాల తయారికై ప్రజల వద్ద పెద్దమొత్తంలో అడ్వాన్స్ లు తీసుకొని ఉడాయించినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. బాధితులు లబోదిబో మంటూ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు సమాచారం. జిల్లాలోని గిరిజన ప్రజలు తమ కుమారులు, కుమార్తెల వివాహాలకు బంగారు ఆభరణాలకై పెద్దమొత్తంలో అడ్వాన్స్ లు ఇచ్చామని బాధితులు కన్నీటి పర్యాంతం అవుతున్నారు. సదరు వ్యాపారి తన జ్యూయలరీ షాప్‌ను కూడా ఇటీవల మరో వ్యాపారికి విక్రయించినట్లు సమాచారం. బాధిత కుటుంబ సభ్యులు తమ ఇంట్లో శుభకార్యాలకు బంగారు ఆభరణాల తయారికై అడ్వాన్స్ లు చెల్లించి మోసపోయామని సదరు వ్యాపారిపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని బాధితులు అధికారులను వేడుకుంటున్నారు.



# మీడియాను ఆశ్రయించిన భార్య

- పోలీస్‌ల రక్షణ కోరిన భర్త

- రాజీ మార్గంగా మాట్లాడుకుంటామని వెనుదిరిగిన బాధితులు







**తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త**

నాటకీయ పరిణామాల మధ్య తన భర్త మరో మహిళతో సహ జీవనం చేస్తున్నాడని భర్త ఇంట్లో ఉండగా మొదటి భార్య బంధువులు నిరసన తెలిపి ఇంటికి తాళం వేయగా భర్త తనపై 30 మందికి పైగా దాడికి వచ్చారని 100కు కాల్ చేసిన సంఘటన మండల పరిధిలోని మల్సూరు తండాలో మంగళవారం జరిగింది. బాధితురాలు మీడియాను ఆశ్రయించగా బాధితుడు 100కు కాల్ చేయడంతో పోలీస్‌లు రంగ ప్రవేశం చేయడం రెండు వర్గాలు చర్చలు జరుపుకుని రాజీ చేసుకునే పరిస్థితి చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. కొణిజర్ల మండలం అమ్మపాలెంకు చెందిన మహిళ వాణికి తల్లాడ మండలం మల్సూరు తండాకు చెందిన భూక్య నాగేశ్వరరావుతో 2017ల వివాహం జరగ్గా ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ఆ కుటుంబంలో ఘర్షణలు జరిగిన వాణి ఖమ్మంలోని మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. అంతటి ఆగకుండా కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో తన భర్త తనకు విడాకులు ఇవ్వకుండా కోర్టులో కేసు నడుపుతుండగానే మరో మహిళతో సహ జీవనం చేస్తున్నాడని ఫిర్యాదు చేయగా పోలీస్‌లు సహజీవనం చేస్తున్నట్లు మీ దగ్గర ఆధారం ఏమిటని ప్రశ్నించగా వాణి అదును చూసి నాగేశ్వరరావును పట్టుకోవడం కోసం మల్సూరు తండాకు నాగేశ్వరరావు వచ్చినప్పుడు తనకు సమాచారమివ్వాలని ఇన్‌ఫార్మర్లను పెట్టుకోగా వచ్చి రాగానే దాదాపు 30 మంది వాణి బంధువులు తండా వచ్చి నాగేశ్వరరావు ఉన్న ఇంటికి తలుపు వేసి నిరసన తెలుపుతుండగా నాగేశ్వరరావు నా ఇంటిపైకి దాడి చేసేందుకు 30 మందికి పైగా వచ్చారని 100కు పది నిమిషాల్లోనే 25 సార్లు ఫోన్ చేయడంతో హెడ్ కానిస్టేబుల్ కె. వెంకటేశ్వర్లు, సిబ్బంది లక్ష్మణ్, నాగబాబులు హుటాహుటీన తండా వెళ్ళి ఇంట్లో ఉన్న వారిని బయటకు రప్పించి నిరసన తెలుపుతున్న మహిళలతో మాట్లాడి స్టేషన్‌కు తీసుకురాగా ఇద్దరిని స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోమని సలహా ఇస్తే బాధిత మహిళ తనకు బాబుకు న్యాయం చేయండి కేసు వద్దని చెప్పగాహెడ్ కానిస్టేబుల్ ఎంచెక్కా పెద్ద మనుషులను మాట్లాడుకోమని సలహా ఇవ్వడంతో ఫిర్యాదు చేయకుండానే వెళ్ళిపోయారు. ఏది ఏమైనా ఫోర్త్ ఎస్టేట్‌లో రెండు విభాగాలు పనిచేసిన తీరు అమోఘమని చెప్పవచ్చు.

# సింగరేణి భవిష్యత్ కు బంగారు బాటలు వేద్దాం

- అన్ని ఏరియాల్లోనూ నూతన గనుల సాధనకు ముమ్మర ప్రయత్నాలు

- కంపెనీ అభివృద్ధికి ప్రతీ ఏరియా జీఎం ప్రణాళికలు సిద్ధం చేయాలి

- ఉత్పత్తి, నాణ్యత, బొగ్గు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జీఎంలతో సమీక్షించిన సీఎండీ బలరాం



**కొత్తగూడెం, జూన్ 3 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలోని 12 ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్ లో చేపట్టబోయే గనుల సాధన కు అవలంబించాల్సిన కార్యాచరణపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమీక్షలు నిర్వహిస్తూ అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధచేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ ఉద్యోగులందరినీ కలుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో, అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులతో, ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ... మంగళవారం ఏరియా జీఎంలతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు. ఏరియా జీఎంలతో తొలిసారిగా సుదీర్ఘంగా 10 గంటల పాటు ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. కంపెనీ విస్తరణపై అలాగే కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంలో ఏరియా జీఎంలు పోషించాల్సిన పాత్రను కూలంకశంగా వివరించారు. ఆయా ఏరియాల్లో ఉన్న సమస్యలు, వాటికి సంబంధించిన పరిష్కారాలను సూచిస్తూ సమీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొగ్గు నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్ ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం కూడా ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధనలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు. భూ గర్భ గనుల్లోనూ నష్టాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాంతిఖని, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టులో నష్టాల నివారణకు ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. నైనీ లో బొగ్గు ఉత్పత్తి పైనా ఈ సందర్భంగా సమీక్షించారు. బొగ్గు రవాణాను సాఫీగా చేయాలన్నారు. నాణ్యత పెంపుదల చర్యలో భాగంగా సత్తుపల్లి వద్ద ఒక కోల్ వాషెరీ ఏర్పాటుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి.పి.పి. ఎ.మనోహర్, ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లుపాల్గొన్నారు.



# పెర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 03:**

మండలంలోని పెర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయశాఖ అధికారులు, అశ్వాపురం పోలీస్ ల ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్బంగా పత్తి విత్తనాల నాణ్యతను పరిశీలించడంతో పాటు విత్తన డీలర్ల లైసెన్స్‌ల తనిఖీ చేశారు. నాణ్యమైన విత్తనాలే



రైతులకు విక్రయించాలని ఈ సందర్భంగా డీలర్ల కు సూచించారు. ఈ తనిఖీల్లో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, వ్యవసాయ అధికారి మహేష్ చంద్ర చటర్జీ, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# వాటర్ ట్యాంక్ పనులు చేస్తూ వ్యక్తి మృతి

**క్రైమ్ ఖమ్మం జూన్ 3 ప్రభాతవార్త :**



వాటర్ ట్యాంక్ ఒరిగి ఉన్న ఇనుప రాడ్లు కటింగ్ పనులుచేస్తు ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇది, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి, ఖమ్మం 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంపింగ్ వెల్ రోడ్ లో ఓ వాటర్ ట్యాంక్ కలదు, ఆ ప్రాంతానికి చెందిన తమ్మిశెట్టి చిరంజీవి (34) మంగళవారం వాటర్ ట్యాంక్ కు ఉన్న వంటి ఇనపరాడులను కటింగ్ మిషన్ తో కటింగ్ చేయటానికి వెళ్ళాడు, మెట్ల కొన్న ఈ రాడ్లు కటింగ్ చేసే క్రమంలో ఒక్కసారిగా ట్యాంకు ఒరిగింది, దీంతో అట్టి వ్యక్తిపై పడడంతో తీవ్ర గాయపడ్డాడు, వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు, మృతుడి భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాటు సారా స్థావారాలపై దాడులు

- 200 లీటర్ల బెల్లం పానకం స్వాదినం

- 9 మందిపై బైండోవర్ కేసులు నమోదు

**కరకగూడెం,ప్రభాతవార్త:**



మండలంలో నాటు సారా బెల్లం విక్రయించిన వారిపై ఉక్కుపాదం మోపుతామని మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఎక్సైస్ సీఐ రాజిరెడ్డి తన సిబ్బందితో కలిసి నాటు సార తయారీ, అమ్మక దారులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారాయి విక్రయం కేసుల్లో కలిగిన 9 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి మంగళవారం తహసీల్దార్ వట్టం కాంతయ్య ఎదుట హాజరుపరచి బైండోవర్ చేసినట్లు మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.200 లీటర్ల బెల్లం పానకం ను పారాభోశమని తెలిపారు. నాట్ సార అమ్మిన తయారు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామాలలో నాటు సార నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని వారికి ఎవరు మద్దతు పలికిన వారి పైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గ్రామాలలో నాటు సారా తయారు చేసే వారిని గుర్తించి తమకు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. నాటు సారా త్రాగడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని మహిళలు కలిసికట్టుగా గ్రామాలలో నాటుసారా అమ్మకాలు జరగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 39 మందికి జరిమానా

**కొత్తగూడెం లీగల్, జూన్ 3 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 39 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు మంగళవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ లు జి. విజయ, తుంగ రాకేష్ ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా తొమ్మిదుగురిని (9) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ముప్పది మంది (30) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా అట్టి జర్మానాలు చెల్లించారు.

# బిఎస్సి హెల్త్ కేర్ మేనేజ్మెంట్ కోర్స్ ద్వారా ఉద్యోగ అవకాశాలు

**-తృతీయ సంవత్సరంలో భృతి దోస్తు ద్వారా ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం**
**-భద్రాచలం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ డాక్టర్ జాన్ మిల్టన్**

భద్రాచలం, ప్రభాతవార్త :

ఈ ప్రాంత విద్యార్థులకు బిఎస్సి హెల్త్ కేర్ మేనేజ్మెంట్ కోర్స్ ద్వారా ఉద్యోగ అవకాశాలు, తృతీయ సంవత్సరంలో భృతి దోస్తు ద్వారా ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని భద్రాచలం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ డాక్టర్ జాన్ మిల్టన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వైద్యరంగంలో ఉపాధి అవకాశాలకు కొదవలేదని కానీ తగిన కోర్సు చేసిన అభ్యర్థులకు కొరత ఉందని, ఈ అంశమును దృష్టిలో ఉంచుకొని యువతకు తగిన నైపుణ్యాలను పెంపొందించి త్వరితగతిన స్థిరపడేందుకు బీఎస్సీ హెల్త్ కేర్ మేనేజ్మెంట్ కోర్సును ఈ విద్యా సంవత్సరం 2025-26 నుండి మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రవేశపెట్టడం జరిగిందని,దోస్తు విధానంలో ప్రవేశాలు ప్రక్రియ జరుగుతుందని, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో (సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్) విభాగం ద్వారా రూపొందించబడిందని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆరోగ్య రక్షణ సంస్థలు, ఆసుపత్రి పాలనా విభాగం, ఆర్థిక నిర్వహణ వైద్య నైతిక విలువలు, ఆరోగ్య సమాచార వ్యవస్థ, నాణ్యత ప్రమాణాలు, ప్రజారోగ్య వ్యాధుల నియంత్రణ వ్యవస్థ తదితర అంశాలు కోర్సుతో పొందుపరిచారని, రెండేళ్లు కళాశాలలో చదువుకోవాలని, అధ్యాపకులతో పాటు ఆయా రంగాల నిపుణుల ద్వారా ప్రత్యేక తరగతుల ద్వారా బోధన ఉంటుందని ఆయన అన్నారు. ఇంటర్ బైపిసి లేదా తత్సమాన ఉత్తీర్ణత ఉన్నవారు అర్హులని, కాలవ్యవధి మూడు సంవత్సరాలు అని, మొత్తం 60సీట్లు (మొదటి సంవత్సరం) కలవని పేర్కొన్నారు.ఉన్నత విద్య అవకాశాలుఈ కోర్సు తదుపరి ఉన్నత విద్యను అభ్యసించవచ్చునని, ఎంబీఏ హాస్పిటల్ మేనేజ్మెంట్, ఎంపీహెచ్ మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ , ఎంఎస్సీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్, పీజీ డిప్లమా క్లినికల్ రీసెర్చ్ హెల్త్ ఎకనామిక్స్, హెల్త్ ఇన్ ఫార్మాటిక్స్ కోర్సులకు అవకాశం కలదని ఆయన అన్నారు. మూడో సంవత్సరం అప్రెంటిస్ షిప్ విధానం అమల్లోకి వస్తుందని, దీంట్లో భాగంగా వైద్యారోగ్య సంబంధిత ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు ఆసుపత్రిలో చేరాల్సి ఉంటుందని,తద్వారా విద్యార్థులకు ప్రతినెలా భృతి కింద 9,000 చెల్లించనున్నదని,ఇందులో ప్రభుత్వం సదరు సంస్థ వాటా 50 శాతం చొప్పున ఉంటుందని అన్నారు. మూడేళ్ల కోర్సు పూర్తి అవగానే విద్యార్థుల నైపుణ్యాల ఆధారంగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని,హెల్త్ కేర్ అడ్మినిస్ట్రేటర్, హాస్పటల్ మేనేజ్మెంట్, హెల్త్ ఇన్సూరెన్స్ అనలిస్ట్, మెడికల్ ఆఫీసర్ మేనేజర్, పబ్లిక్ హెల్త్ ప్రోగ్రాం మేనేజర్, హెల్త్ డేటా అనలిస్ట్, క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్, హెల్త్ కేర్ మార్కెటింగ్ ఉద్యోగాలు లభించనున్నాయని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు ఆరోగ్య భీమా, మెడికల్ టూరిజం కంపెనీలు, క్లినికల్ పరిశోధనా సంస్థలు, వైద్యారోగ్య శాఖ హెల్త్ టెక్ స్టార్టప్ విభాగాల్లో స్థిరపడవచ్చునని, ఈ కోర్సు ద్వారా విదేశీ అవకాశాలు కూడా లభించనున్నాయని ఆయన అన్నారు.






# భద్రాద్రి దేవస్థానంలో ఇటీవల జరిగిన ఘటన బాధాకరం

**-ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే ప్రతిఘటిస్తాం**
**-భద్రాద్రి దేవస్థాన ఉద్యోగ సంక్షేమ సంఘం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గత ఆదివారం చోటుచేసుకున్న ఘటన బాధాకరమని, పరమత సంబంధమైన వాక్యాలతో ఉన్నటువంటి కవరును దేవస్థానంలోని వస్త్రాల కాంట్రాక్టర్ శేష వస్త్రాలు విక్రయించే సందర్భంలో దురదృష్టంగా భక్తులకు ఇవ్వడం జరిగిందని, ఈ ఘటన తమను ఎంతగానో బాధించిందని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. సదరు కాంట్రాక్టర్ సైతం ఉద్దేశ్యపూర్వకంగా ఇవ్వలేదని, స్క్రాఫ్ కవర్ల విక్రయంలో లభించినటువంటి వాటిని ఇక్కడ వినియోగించడం వల్ల జరిగిన తప్పిదంగా జరిగిందని వివరణ ఇచ్చారని, కానీ అంశం విపరీతంగా వ్యాప్తి చేయడం వలన దేవస్థానం ఉద్యోగులు, అలాగే రామభక్తులు కూడా విచారించాల్సి వస్తుందని పేర్కొన్నారు. కావున భవిష్యత్తులో దేవస్థానంలో ఇటువంటి సంఘటనలు ఎప్పుడు చోటు చేసుకోకుండా చూస్తారని, పొరపాటున ఇటువంటి అన్యమత ప్రచారానికి సంబంధించిన సంఘటనలు పాల్పడితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సంఘ కార్యవర్గ సభ్యులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు కాలేజీల అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రాచలం పట్టణం లో ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను, వారి తల్లి తండ్రుల ను ఆకర్షణీయమైన బ్రోచర్లతో విద్యార్థులను బురిడీ కొట్టిస్తున్న ప్రైవేటు కాలేజీల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో యాజమాన్యం నకిలీ బ్రోచర్లతో ప్రచారం చేస్తుంటే విద్యా శాఖ అధికారులు నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటోనని ప్రశ్నించారు.ఎటువంటి ప్రభుత్వ అనుమతుల లేని ప్రైవేటు కాలేజీలపై సంభందిత అధికారులు వెంటనే విచారణ జరిపించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం లో ఆదివాసి విద్యార్థులే ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఉన్నారని ఆదివాసి విద్యార్థులను కార్పొరేట్ కాలేజీలు యాజమాన్యం బురిడీ కొట్టించి ఆదివాసి విద్యార్థులను అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని ప్రైవేటు కాలేజీల యాజమాన్యం కొంతమంది విద్యార్థుల విలువైన సర్టిఫికెట్లు తమ దగ్గర ఉంచుకుని పెండింగ్ ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు విద్యార్థుల చేతికి ఇస్తాం లేకుంటే ఇయ్యాం మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అంటూ విద్యార్థులపై కొంత మంది కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు బుకాయిస్తు ఆదివాసి విద్యార్థులను బెదిరిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు మరలా జరగకుండా కాలేజీల యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంపత్ చందర్రావు, కిరణ్, అశోక్ పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్థులు తల్లిదండ్రులకు ఘన సన్మానం

సారపాక ,జూన్ 3,ప్రభాతవార్త:



బూర్గం పహాడ్, భద్రాచలం మండలంలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో మెరిట్ మార్కులు 90 సాధించినటువంటి సుమారు 30 మంది ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమమును ఐటిసి ముస్లిం ఎంప్లాయిస్ సారపాక అనౌడ్ స్కూల్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఐటిసి వెల్ఫేర్ ఆఫీసర్ రామారావు , హెచ్ ఆర్ మేనేజర్ సౌరవ్ ముఖర్జీ, మణుగూరు ఎక్సెలెంట్ విద్యా సంస్థల కరస్పాండెంట్ యూసఫ్, బూర్గంపహాడ్ న్యూ సెంచరీ స్కూల్ కరస్పాండెంట్ ఆసీక్ లైక్, టి ఎమ్ ఆర్ ఈ ఐ ఎస్ సారపాక ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ జర్పుల జ్యోతి , అనౌడ్ స్కూల్ కరస్పాండెంట్ మొహమ్మద్ సల్మా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ చదువు ద్వారా పిల్లలు తమ బంగారు భవిష్యత్తుని ఏ విధంగా తీర్చిదిద్దుకోవాలో సూచనలు ఇచ్చారు. ముస్లిం సామాజిక వర్గం పిల్లలు చదువుకోవడం వల్ల అభివృద్ధిని సాధించాలి అన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్యక్రమం నిర్వాహకులు తెలియ చేశారు.

# భద్రాద్రి దేవస్థానంలో అన్యమత ప్రచారానికి పాల్పడితే ఉపేక్షించేది లేదు

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంగళవారం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గత ఆదివారం స్వామి వారి శేష వస్త్రాలు అమ్మే కౌంటర్‌లో అన్యమత ప్రచారం సంబందించిన ప్రచార కవర్‌లో పెట్టి శేష వస్త్రాలు అమ్మిన సంఘటన గురించి ఆరా తీశారు. అదేవిధంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ... భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఎంతో పవిత్రమైనదని, అటువంటి దేవాలయంలో ఇటీవల అన్యమత ప్రచారానికి సంబంధించిన ఘటన చోటుచేసుకోవడం బాధాకరమని, ఇటువంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేంది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజాధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ నెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, ములిశెట్టి రామ్మోహన్రావు, బోడ సత్యనారాయణ, ముక్కెర కోటేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శులు చెలుబోయిన వెంకన్న, పేరం ఉపేందర్, యువమోర్చా నాయకులు ములిశెట్టి నిఖిల్, అల్లాడి వెంకటసుబ్బయ్య, గార్లపాటి శీను, డి.ఎస్.నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకాన్ని తక్షణమే అమలు చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం యువత ఆశలను నిరాశ పరుస్తుందని తక్షణమే రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు దామెర్ల శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ ప్రభుత్వం అధికారం లోకి వొచ్చి ఏడాదిన్నర కాలం కావొస్తున్న ఎటువంటి సబ్సీడీ రుణం ఇవ్వకపోగా అందరికి రాజీవ్ యువకిరణం పథకం పెరుతోటి సబ్సీడీ ఋణలు ఇస్తామని నమ్మ పలికి తెలంగాణా యువత నెట్ సెంటర్‌లలో ఆన్లైన్ అప్లికేషన్ చేసుకున్నాక ప్రభుత్వం లోని పెద్దలు రోజుకో మాటతో సివిల్ స్కోర్ ఉంటేనే ఋనాలు ఇస్తామని యువతను కొన్ని నాళ్లుగా మనో వేదనకు గురిచేసి దిగులు చెందేవిధంగా నిరాశ పరిచి ఇదిగో తెలంగాణా అవిర్భావా దినోత్సవం నాడు ఎంపిక చేసిన లబ్ధిదారులకు చెక్కులు ఇస్తామని చెప్పి చివరికి తెలంగాణా అవిర్భావం రోజునాటికి యువత ఆశలను ఆడియాసలుగా చేసి పథకాన్నే కనుమరుగు చేసారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా సరైన పద్దతిలో ప్రజలకు ఉపయోగ పడే రీతిలో అమలు చేయలేదని ఇదే ధోరణి అవలభిస్తే తొందరలోనే ప్రజలు అగ్రహజ్వాలల తోటి ఈ ప్రభుత్వాన్ని గద్దెదించే విధంగా తిరుగుబాటు తెలంగాణా ప్రజలనుండి వొచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని జోష్యం చెప్పారు.ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం యువతకు ఆర్థిక భరోసా కలిపించే సబ్సీడీ రుణ పథకాలను నిరంతర ప్రక్రియగా అమలు చెయ్యలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వినూత్నంగా నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం

చర్ల, ప్రభాతవార్త :



పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టగా ఈ కార్యక్రమంలో భాగంగా చర్ల రైతు వేదిక నందు మంగళవారం విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఎస్.లావణ్య కార్యక్రమ ఉద్దేశ్యాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కే.కోటేశ్వర్, ఏఈవోలు ఎండీ అఫ్రీద్, ఏ.రామకృష్ణ, యూ.కీర్తి పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిని అంగన్‌వాడీ యూనియన్ సీఐటీయూ నాయకులు

**కొత్తగూడెం టౌన్, జూన్ 3 – ప్రభాతవార్త:**



అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పైన ఐసిడిఎస్ మంత్రి సీతక్కను ములుగు జిల్లా క్యాంప్ ఆఫీస్‌లో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ ఈ మధ్య ప్రభుత్వం ఇచ్చిన జీఓ నంబర్ 8ని సవరించాలని, మినీ టీచర్స్ పెండింగ్ వేతనాలు, 24 రోజుల సమ్మె కాలం వేతనాలు, ఇతర హామీలపైన మంత్రి గారితో చర్చలు జరిగాయి. చర్చల అనంతరం మంత్రి సీతక్క స్పందిస్తూ జీవో నంబర్ 8ని వెంటనే సవరిస్తామని, 2024 జులై 1 నుండి రిటైర్మెంట్ అయిన అంగన్వాడి ఉద్యోగులందరికీ పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ వర్తించే విధంగా ప్రత్యేకంగా సర్క్యులర్ ఇవ్వాలని కోరగా అదేవిధంగా సర్క్యులర్ ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. మినీ టీచర్స్ 11 నెలల పెరిగిన వేతనాలు ఏరియర్స్ చెల్లించడం కోసం ప్రయత్నం జరుగుతుందని అన్నారు. కారుణ్య నియామకాలు కూడా ఇచ్చే విధంగా పరిశీలన చేస్తున్నామని అన్నారు. 24 రోజుల సమ్మె వేతనాలు తప్పకుండా చెల్లిస్తామని, కాకపోతే ఆర్థిక పరిస్థితి బాలేదు కాబట్టి కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది కొంత ఓపికతో ఉండాలని, దసరా సందర్భంగా రెండవ దఫాలో ఇందిరమ్మ ఇండ్లను కూడా అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని కోరగా ఈ అంశాన్ని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి పి.మంగ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.సమ్మక్క రాష్ట్ర నాయకురాలు సిహెచ్.రమాకుమారి ములుగు జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు సరోజన జిల్లా అంగన్వాడి నాయకులు భాగ్యమ్మ, ధనలక్ష్మి, రుక్మిణి సిఐటియు ములుగు జిల్లా కార్యదర్శి రత్నం. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కవి జయరాజుకు ఆత్మీయ సన్మానం

## - పాల్గొన్న సింగరేణి సీఎండీ బలరాం

**కొత్తగూడెం, జూన్ 3 – ప్రభాతవార్త:**





సింగరేణి ఆణిముత్యం, ప్రజాకవి, ప్రకృతి కవి, సినీ గేయ రచయిత, కాళోజీ అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమనేత జయరాజ్ కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు సింగరేణికి గర్వకారణం సింగరేణి ప్రధాన కార్యాలయము లో ఆత్మీయ అభినందన సభలో సీఎండీఎన్.బలరామ్‌వ్యాఖ్యానించారు. సింగరేణి ఆణిముత్యం, ప్రజాకవి, ప్రకృతి కవి, సినీ గేయ రచయిత, కాళోజీ అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమనేత శ్రీ జయరాజ్ హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారులకు నగదు బహుమతిని అందించే కార్యక్రమం లో భాగముగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా కోటి రూపాయల నగదు అందుకున్న సంధర్భముగా మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్‌ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో జయరాజ్ ని ఘనముగా సన్మానించారు. ఈ సంధర్భముగా ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... ప్రజాకవి జయ రాజు హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో నిర్వహించిన కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారులకు అందించిన నగదు బహుమతి కి ఎంపిక కావటం సింగరేణీయులందరికీ గర్వకారణమని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది మంది కళాకారుల జాబితాలో జయరాజ్ కు చోటు దక్కడం సింగరేణీయులందరికీ లభించిన గౌరవమన్నారు. జయరాజ్ సింగరేణిలో ఫిట్టర్ గా ఉద్యోగంలో నియామకమై, సింగరేణి కార్మికుల సమస్యలపరిష్కారం కోసం నెలరోజులు చేసిన సమ్మెతో పాల్గొన్నాడని, ఎవరు ప్రలోభ పెట్టినా జయరాజ్ తన పంథా వీడలేదు అని తెలిపారు. ఈ సందర్భంగా జయ రాజ్ మాట్లాడుతూ... సింగరేణి అందించిన సహకారం, ప్రోత్సాహం వల్లే తాను కవిగా, ఉద్యమ కారుడిగా ఉన్నత స్థాయికి చేరుకోగలిగానని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్.డి.ఎం.సుభాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పా) ( పి పి) కే.వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి, జిఎం(వెల్ఫేర్) సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఈఈ సెల్ హెచ్‌ఓడి సింగరేణి సూపర్ బజార్ ఎండి ఏజేఎం మురళీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**కొత్తగూడెం, జూన్ 3 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కలెక్టరేట్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం2025 అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ జితేష్ వి.పాటిల్ ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పర్యావరణ దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమాలను వివరించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) (ఎఫ్ఎసి) ఎం. విద్యా చందన, అధికారులు పాల్గొన్నారు.

# పెనుబల్లిలో రెవెన్యూ సదస్సు

**చుంచుపల్లి, జూన్ 3 – ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులు మండలంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు మంగళవారం మండలంలోని పెనుబల్లి పంచాయతీ కార్యాలయంలో ఈ గ్రామసభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా రూపొందించబడి అమలులోకి వచ్చిన నూతన ఆర్‌వోఆర్ చట్టం భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండల రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీ అదికారులు రైతుల నుంచి వారి భూములకు సంబంధించిన ధరఖాస్తులను స్వీకరించారు. 4వ తేదీన ప్రశాంతినగర్, 5న రాంపురం, 6న అంబేద్కర్‌నగర్, 9న పెనగడప, 10న బాబూక్యాంప్, 11న ఎన్‌కేనగర్, 12న విద్యానగర్, 13న చుంచుపల్లి తండా, 16న నందా తండా, 17న రామాంజనేయ కాలనీల్లో ఈ గ్రామసభలు జరగనున్నాయని అధికారులు తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గ్రామసభ జరుగుతుంది.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైంది..?

## - నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం ఉందా లేదా..?

## - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి ఎంతవరకు వచ్చింది

## - ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయాలి

## - మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ డిమాండ్

**కొత్తగూడెం టౌన్, జూన్ 3 – ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న హామీలు నీటిమీద రాతలే అని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భారంగా మారిందని విమర్శించారు. ఇప్పటివరకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లు 70,322 అయితే 47,285 ఇండ్ల నిర్మాణానికి మాత్రమే అనుమతులు వచ్చాయన్నారు. కాగా కేవలం 18 వేల ఇండ్లు మాత్రమే నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. కానీ లబ్ధిదారులు పునాది వరకు ఇల్లు నిర్మాణం మొదలుపెట్టిన తర్వాతనే అమోంట్ చెల్లిస్తామనుడు లబ్ధిదారులను ఇబ్బంది పెట్టడమే వారు అప్పులు చేసుకొని ఇల్లు కడితే చెల్లిస్తారో చెల్లించారు తెలియని పరిస్థితిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజీవ్ యువ వికాసాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు రూ.3 నుంచి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కల్లబొల్లి కబుర్లతో ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులను నట్టేట ముంచారని దుయ్యబట్టారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలంటూ హైదరాబాదులో నిరుద్యోగ యువత నిరసన చేపట్టారని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలుపై ఈ ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రజల పక్షాన ఈ ప్రభుత్వాన్ని ఎండగడతామని స్పష్టం చేశారు.

# పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం, జూన్ 3 – ప్రభాతవార్త:**



సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి పాలిటెక్నిక్‌ను దేశంలోనే అత్యుత్తమంగా అభివద్ధి చేస్తున్నాం. సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ 2025-26 విద్యా సంవత్సరానికి పవ్రేశాలను ప్రకటించింది. సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్, సీసీసీ, నస్పూర్‌లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు సంతోషంగా ప్రకటిస్తోంది. మైనింగ్ (30 సీట్లు), ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ (30 సీట్లు), మెకానికల్ (30 సీట్లు), కంప్యూటర్ సైన్స్ (30 సీట్లు) వంటి వివిధ డిప్లమా కార్యక్రమాలకు ధరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక సంస్థ సింగరేణి ఉద్యోగుల పిల్లలతో పాటు సాధారణ ప్రజలకు కూడా నాణ్యమైన విద్యను అందిస్తుంది. స్పోర్ట్స్, శారీరకంగా వికలాంగుల కోటాలతో సహా అన్ని కోర్సుల ప్రవేశ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడుతుంది.

# రైతులే స్వయంగా విత్తన ఉత్పత్తి చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు

**- రైతులకు మేలు చేసేందుకే నాణ్యమైన విత్తనాలు పంపిణీ**

**- జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రైతులకు విత్తనాలు పంపిణీ**

**- వ్యవసాయ కళాశాల సైంటిస్ట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి**



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయడం జరుగుతుందని కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం చంద్రుగొండ రైతువేదిక నందు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండల పరిధిలో ఉన్న పది రెవెన్యూ గ్రామపంచాయతీలలో ఉన్న ఒక్కొక్క రైతుకు నాణ్యమైన సన్న రకం వరి, పెసర, మినుములు, ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులే స్వయంగా నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం నుండి సీడ్స్ ప్యాకెట్లు రైతులకు ఇవ్వటం జరుగుతుందన్నారు. రెవెన్యూ గ్రామపంచాయతీలో ఒక రైతుకు ఈ విత్తనాలను అందించడం ద్వారా ఆ రైతు ఆ సీడును ఉత్పత్తి చేసి మరికొంతమంది రైతులకు సీడ్ ఇవ్వడం ద్వారా ఇలా ఒకరికొకరు నాణ్యమైన సీడును పొంది అధిక లాభాలు పొందుతారనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశం పెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా రైతులు విత్తనాల విషయంలో నకిలీకి గురి కాకుండా నాణ్యమైన విత్తనాలు లభిస్తాయన్నారు. అలాగే రైతులు కూడా డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి వాటికి కావాల్సిన బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట డివిజన్ సహాయక వ్యవసాయ సంచాలకులు పి రవికుమార్, వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు ఏఈఓలు పి శ్రీనివాసరావు, డి.అరుణ, రైతులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి..

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్**



**ములకలపల్లి జూన్ 3 ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ములకలపల్లి మండలంలోని కమలాపురం గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామసభను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, జూన్ 3వ తేదీ నుండి ప్రతి పంచాయతీలోనూ భూములకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా దరఖాస్తుల ద్వారా స్వీకరించబడుతుందని తెలిపారు. గతంలో ఉన్న ధరణి స్థానంలో భూభారతి అనే కొత్త చట్టం తీసుకురాబడిందని ఆయన పేర్కొన్నారు.

**- సమస్యల పరిష్కారానికి హామీ**

భూ సమస్యలపై ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా తాను స్వయంగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, అర్హులైన వారికి తప్పకుండా పాస్‌బుక్‌లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి దరఖాస్తుకు కచ్చితంగా సమాధానం ఉంటుందని, ఎవరూ అధైర్యపడకుండా తమ సమస్యలను ఒక్కొక్కరుగా దరఖాస్తు రూపంలో అందజేస్తే, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన కోరారు.

**- పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి**

"చాలా కాలంగా మీకు భూమిలో ఉన్నా పట్టాదార్ పాస్‌బుక్‌లు రానివి, లేదా సాదా బైనా పత్రాలు ఉన్నా అమలు చేసుకోలేనివి వంటి అనేక సమస్యలు ఉన్నాయి. కాబట్టి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలన్నింటినీ పరిష్కరించి, అసలు భూ సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అని ఆయన స్పష్టం చేశారు. వీలైనంత వరకు ఈ సమస్యలన్నింటినీ గ్రామస్థాయిలోనే పరిష్కరిస్తామని ఆయన గ్రామస్తులకు తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మరియు పరిష్కార మార్గాలు గ్రామస్తులు ఎవరూ గొడవలు పడకుండా తమ దరఖాస్తులను అందజేస్తే, ప్రతి దరఖాస్తును పరిశీలించి తాసిల్దార్ సమక్షంలో పరిష్కరిస్తామని వివరించారు. తాసిల్దార్ స్థాయిలో పరిష్కారం కాని కొన్ని సమస్యలు ఆర్డీవో దగ్గర, మరికొన్ని జాయింట్ కలెక్టర్ (అంటే ఆయన దగ్గర), ఇంకొన్ని కలెక్టర్ దగ్గర ఉంటాయని తెలిపారు. ఏదేమైనా, ఈ సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరించి, చివరికి బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. మండల తహసీల్దార్ బి గనియ, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

**- జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి**

**- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ**



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని జిల్లా రైతు సమన్వ సమితి మాజీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం చంద్రుగొండ గ్రామపంచాయతీలో మంజూరైన 128 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తో కలిసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేస్తున్న పథకాలు ప్రతి పేదింటికి అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మొదటి విడతలో పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇంకా రెండు, మూడు, విడతలు ఉన్నాయని అందులో అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు చాపలమడుగు మనోహర్, బడుగు శంకర్, కడియాల పుల్లయ్య, బుంగ శ్రీను, మండల మైనార్టీ నాయకులు ఎస్.కె ఇమ్రాన్, వసీం, బడుగు కృష్ణవేణి, మండల యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, నున్న వెంకటేశ్వర్లు, మెకానిక్ చారి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించేందుకే రెవిన్యూ సదస్సులు

**- తహశీల్దార్ బి.సంధ్యారాణి**



**చంద్రుగొండ ప్రభాతవార్త:** భూ సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ బి సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గానుగపాడు, దామరచర్ల, గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు గ్రామపంచాయతీలో ఉన్న రైతులు భారీగా వచ్చి తమ భూ సమస్యలను తహశీల్దార్ కు వినతి పత్రం రూపంలో ఇచ్చి విన్నవించుకున్నారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను నేరుగా స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ కార్యాలయం సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.




# ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**పాల్వంచ టౌన్, జూన్ 3 – ప్రభాతవార్త:**



పట్టణ పరిధిలో గల ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్సీ కాలనీలో పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఎస్సీ కాలనీలో మంచినీరు సదుపాయం లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా పైపు లైన్ పేరుతో కాలనీలోని రోడ్లను త్రవ్వి పూడ్చకుండా ఉండటం మూలంగా కాలనీ వాసులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోజుల తరబడి కాలువలు శుభ్రం చేయకపోవడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుందన్నారు. కాలనీ వాసులు ఎవరైనా చనిపోతే పూడ్చి పెట్టడానికి స్మశానం కూడా లేకపోవడం దౌర్భాగ్యమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, జెట్టి నరసింహ రావు, సలవాడి ఎర్రయ్య, నిట్ట నర్సింహారావు, నక్క సత్యం, గుడివాడ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం



**పాల్వంచ టౌన్, జూన్ 3 – ప్రభాతవార్త:**

జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక కె.ఎస్.పి. రోడ్డులో పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో జూన్ 2,3 తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో రాష్ట్ర సాధనలో అగ్రభాగాన నిలిచిన ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఉద్యమకారులకు శాలువాలతో సత్కరించి మెమెంటో ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మంజూర్, మసూద్, మంతపురి రాజు గౌడ్, చెరుకు అశోక్, సమి, ఇజ్జగాని రవి గౌడ్, హసీబ్, బొల్లం భాస్కర్, మురళీకృష్ణ, గడ్డం సీతారాములు, సురేష్ నాయక్, జాని, అప్పల నాయుడు, ఆదిల్, ఆకుల రాములు తదితరులను సన్మానించారు. కార్య నిర్వాహకులు కొండల్ రావు, బిక్కసాని సుధాకర్, ఎల్లారావు, నర్సింహా కుమార్, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆశయంతో చేపట్టిన ఇందిరా డైరీ విజయవంతానికి కృషి చేయండి

- కాంట్రిబ్యూషన్ లేకుండానే ప్రతి లబ్ధిదారుకి రెండు గేదెలు అందించేలా చర్యలు

- 5 నెలల్లో పూర్తిస్థాయిలో ఇందిరా డైరీ ప్రారంభించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు



**మధిర జూన్ 3 ప్రభాతవార్త :**

మధిర నియోజకవర్గం లో ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టిన ఇందిరా డైరీ ప్రాజెక్టు ఓ మంచి ఆశయంతో చేపట్టడం జరిగిందని దీనిని అధికారులు అంతే సంకల్పంతో విజయవంతం అయ్యేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. మంగళవారం మధిర క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్, డిఆర్‌డిఏపిడి సన్యాసయ్య తో కలిసి వెలుగు, వ్యవసాయ పశుసంవర్ధక శాఖ అధికారులతో ఇందిరా డైరీ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలను ఇటువంటి కాంట్రిబ్యూషన్ లేకుండా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాంట్రిబ్యూషన్ విషయం లబ్ధిదారులకు తెలియపరచాలని సూచించారు. ఇందిరా డైరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏమీ లేదని అసలు గేదలు లేని వారిని గుర్తించి తొలి ప్రాధాన్యతగా ఈ పథకంలో గేదలను పంపిణీ చేయాలని ఆయన సూచించారు. గేదెల కొనుగోలుకు అధికారులతో బృందాలను ఏర్పాటు చేయాలని, ఒక్కొక్క బృందంలో ఒక విజిలెన్స్ అధికారి తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలో ఉన్న పాడి సంపదను పరిగణలోకి తీసుకొని కొత్తగా కొనుగోలు చేయనున్న గేదెలకు సంబంధించి రెండింటిని మేలవించి పూర్తిస్థాయిలో వీటికి అవసరమైన పచ్చి గడ్డి ఎండు గడ్డి సేకరణ పై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ అంశంపై నిరుద్యోగులకు అవకాశం కల్పించి గడ్డి సేకరణ విధులను అప్పగించడం ద్వారా పరోక్షంగా నిరుద్యోగత తగ్గించవచ్చునని సూచన చేశారు. రానున్న ఐదు నెలల్లో పూర్తిస్థాయిలో ఇందిరా డైరీ ప్రారంభమయ్యేలా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి గొప్ప ఆశయంతో చేపడుతున్న ఈ సంకల్పాన్ని సహకారం చేయడం ద్వారా మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే పాల ఉత్పత్తిలో అగ్రభాగాన్ని నిరుపేలా, మహిళ సాధికారతకు ప్రత్యేక స్థానం కల్పించేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.




## తొలి రోజు భూభారతి రెవెన్యూ సదస్సులు విజయవంతం



**మధిర జూన్ 3 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి రెవెన్యూ ఆర్వోఆర్ చట్టం పరిధిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు తొలిరోజు మండలంలో విజయవంతమయ్యాయి. మండల పరిధిలోని జాలిమూడి, మల్లారం గ్రామాలలో గ్రామసభలను ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల లో నిర్వహించారు. జాలిముడి లో నిర్వహించిన సదస్సులో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు అధికారులు పాల్గొన్నారు. జాలిముడి గ్రామంలో 50 మల్లారం గ్రామంలో 100 దరఖాస్తులను రైతులు తీసుకున్నారని, జాలిముడి గ్రామంలో 9 మంది రైతులు మల్లారం గ్రామంలో 54 మంది రైతులు సమస్యలపై దరఖాస్తుల సమర్పించారని ఆయన తెలిపారు. మిస్సింగ్ సర్వే నెంబరు, భూ విస్తీర్ణం లకు సంబంధించి ఐదు దరఖాస్తులు రాగా, అసైన్డ్ భూములపై గాలిముడి గ్రామంలో 5 మల్లారంలో 28, భాగస్వామ్య వాటాల కింద మల్లారంలో 10 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు. ఇతర అంశాలకు సంబంధించి 15 దరఖాస్తులు రెండు గ్రామాలలో తీసుకోవడం జరిగిందని వీటన్నింటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరిగిందని తాసిల్దార్ వెల్లడించారు.

## జయరాజుకు రాష్ట్ర ప్రభుత్వ బహుమతి

- పలువురి అభినందనలు

**కొత్తగూడెం, జూన్ 3 – ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజా పోరాటానికి స్ఫూర్తిని అందించిన కవి, రచయిత, గాయకుడు, ప్రకృతి తత్వవేత్త, ప్రముఖ అంబేద్కరిస్ట్, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు జయరాజును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించి, కోటి రూపాయల నగదును అందించింది. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు నగదు బహుమతిని సోమవారం హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా సత్కరించి నగదును అందించారు అందించారు. జయరాజు భద్రాద్రి జిల్లాకు సింగరేణి కార్మిక ఉద్యమ నిర్మాతగా చి రపరిచితులు. ఈ బహుమతిని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని జయరాజుకు జాతీయ బాలోత్సవ కన్వీనర్ డా. వాసిరెడ్డి



రమేష్ బాబు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు.. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, సింగరేణి రిటైర్డ్ జిఎం. శనగ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, మెడికేర్ అధినేత డాక్టర్ వి ఉపేందర్ రావు, డాక్టర్ కనకరాజు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. బి. కృష్ణయ్య, ప్రధానమంత్రి మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు ముస్తఫా, డాక్టర్ స్వామి, ప్రముఖ గాయకులు మేదర వెంకట ముత్యం, సింగరేణి డీజీఎం చంద్రమోళి, ప్రముఖ పత్రిక బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్, ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు కేహెచ్ ప్రసాద్, కోఆర్డినేటర్ సుగుణారావు అభినందనలు తెలియజేశారు.

## విధులపట్ల అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదు

- రేగళ్ల పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 3 – ప్రభాతవార్త:**



వైద్యులు, సిబ్బంది తమ విధుల పట్ల అలసత్వం వహిస్తే, విధులకు గైర్హాజరైతే ఊరుకునేది లేదని డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ హెచ్చరించారు. మంగళవారం రేగళ్ల పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, నాణ్యమైన వైద్యం అందించాలని చెప్పారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిష్, సిబ్బంది ఉన్నారు.

## ఫెర్టిలైజర్స్ షాపుల్లో తనిఖీలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3 :**



మణుగూరు పట్టణంలోని ఫెర్టిలైజర్స్ షాపుల్లో పోలీస్, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. మణుగూరు సీఐ పాటి నాగబాబు, ఎస్సై మేడా ప్రసాద్, వ్యవసాయశాఖ ఏవో రాహుల్‌రెడ్డిలు ఫెర్టిలైజర్స్ షాపుల్లో తనిఖీలు నిర్వహించి విత్తనాల నాణ్యతతో పాటు డీలర్ల లైసెన్సులను పరిశీలించారు. అనంతరం ఏవో రాహుల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఎరువుల షాపులో స్టాక్‌బోర్డు ఏర్పాటుచేయాలని, అనుమతిపత్రాలు అందరికీ కనిపించేవిధంగా గోడకు తగిలించాలని, ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల ధరల పట్టికను ఏర్పాటుచేయాలని సూచించారు. ప్రతిరైతుకు తప్పనిసరిగా నగదు బిల్లులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, వ్యవసాయశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## బాలరాజు కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి



**మధిర జూన్ 3 ప్రభాతవార్త :**

ఇటీవల అకాల మరణం చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆత్కూర్ కాంగ్రెస్ నాయకులు ధారా బాలరాజు కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆత్కూర్ లోని బాలరాజు నివాసానికి చేరుకున్న ఆయన దివంగత బాలరాజు చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన బాలరాజు అకాల మృతి చెందడం దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. కుటుంబానికి తమ అండగా ఉంటామని ఆయన వెంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోట రాంబాబు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, కర్నాటి రామారావు, అద్దంకి రవి తదితరులు ఉన్నారు.

## సీఐ నాగబాబును కలిసిన నేతాజీవాకర్స్ క్లబ్ సభ్యులు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3 :**

మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పాటి నాగబాబును మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నేతాజీవాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సామా శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి రావులపల్లి రామ్మూర్తి, వైస్‌ప్రెసిడెంట్ జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కోశాధికారి వడ్డానం రమేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ దేశబోయిన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# పేదల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-నేలకొండపల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి వెల్లడి**



**నేలకొండపల్లి , జూన్ 3 ప్రభాతవార్త:**
పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను సజావుగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేసారు. ముజ్జుగూడెం గ్రామంలో రూ. 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పశుసంవర్ధక శాఖ సబ్ సెంటర్ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. నేలకొండపల్లి గ్రామంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, భైరవుని పల్లిలో రూ. 4 కోట్ల 72 లక్షల 50 వేలతో భైరవునిపల్లి నుండి నాచేపల్లి వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, చెన్నారం గ్రామం ఎస్సి కాలనీల్లో రూ. 22 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. బోదులబండ గ్రామం ఎస్సి కాలనీ , ముస్లిం బజార్ లలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. గత పాలకులు అందించిన సంక్షేమ పథకాలను కూడా మన ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. రైతులకు దాదాపు రూ. 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ కు రూ. 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.



రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని, రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు తప్పనిసరిగా అందిస్తామని, మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన పేదలకు నాలుగు విడతలుగా రూ. 5 లక్షల రూపాయల సహాయం ఇందిరమ్మ ఇంటి కోసం అందిస్తామని అన్నారు. ముజ్జుగూడెం నుంచి గువ్వలగూడెం రోడ్డు రూ. 2 కోట్ల 60 లక్షలతో మంజూరు చేసామని, త్వరలోనే వాటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విడతలవారీగా అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. శ్రీనివాసరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఏడిఏ సరిత, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో యర్రయ్య, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మావిడి వెంకన్న, జెరిపోతుల సత్యనారాయణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, బచ్చల కూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, ధీరావత్ బాలాజీ, గుండా బ్రహ్మం, వాసంశెట్టి వెంకటేష్, కడియాల నరేష్, వేగినాటి లక్ష్మీ నరసయ్య, కొమ్మూరి నరేష్, మీసా ముత్తయ్య, మీసా నాగేశ్వరరావు, కట్టెకోల నాగేశ్వరావు, గుడిమళ్ళ మధు, బొల్లినేని వెంకటేశ్వర్లు, కట్టెకోల సుధాకర్, ఆరెకట్ల గురవయ్య , గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ పంటకు రాజధానిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉండాలి

**-ప్రతి ఒక్కరిని పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించండి**

**-వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి తుమ్మల**

**దమ్మపేట, జూన్ 3 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత పెరుగుతున్న క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాను పామాయిల్ పంట హబ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు నడుం బిగించారు. మెట్ట ప్రాంతాల్లో ఈ పంటకు అనుకూల వాతావరణం ఉండటంతో, రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపుప్రోత్స హించాలని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రైతుకు ఆయిల్ ఫామ్ మొక్కలు అందించండి అంటూ మంత్రి అధికారులకుసూచించారు. ఖమ్మం జిల్లాలో సాగవుతున్న ఆయిల్ ఫామ్ పంటను చూసి రాష్ట్రంమొత్తం ఆశ్చర్యపోవాలనీ. ఇది కేవలం సాగు కాదు, భవిష్యత్తుకు రైతుకు స్థిరఆదాయం పంటగా మారాలని అన్నారు. రైతులకు ఆయిల్ ఫామ్ యొక్క పంట గురించివివరించాలని ముఖ్యంగా 25నుండి 30 ఏళ్ల జీవిత కాలం కలిగిన లాంగ్‌టర్ పంట అని తెలియజేయాలని, ఇతర నూనె పంటల కంటే మూడు రెట్లు అధిక దిగుబడి, నీటి వినియోగం, వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు శ్రేష్ఠమైన మార్గం, ప్రభుత్వ ప్రోత్సా హం లాంటి ముఖ్యమైన విషయాలు తెలపాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు రైతులను నేరుగా కలుసుకొని వారిని పామాయిల్ పంట సాగు చేసే విధంగా ప్రోత్స హించాలని, పామాయిల్ పంట గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయిల్ ఫామ్ పంటకు రాజధానిగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు మాజీ ఏఎంసీచెర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, యర్ర వసంతరావు, కోటగిరి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపు రుణం లింక్ పేరుతో ..ఆసరా కట్

**-తమ పేరుపై ఏ అప్పు లేకున్నా పది నెలలుగా పెన్షన్ నిలిపేసారంటున్న బాధితులు**

**దెండుకూరు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు నిర్వాకం**

**మధిర జూన్ 3, ప్రభాతవార్త :**



ఆసరా పింఛన్ దారులకు పింఛన్లు ఇవ్వకుండా నిలిపివేసి పది నెలల నుండి ఇబ్బందులకు గురి చేస్తున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది. మండల పరిధిలోని దెండుకూరు గ్రామానికి చెందిన బాధితులు "ప్రభాతవార్త" కు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొత్తపల్లి సుధా, పగిడిపల్లి కాంతమ్మ,భర్తలు వివిధ కారణాలతో మృతి చెందగా, వీరికి వితంతువుల పెన్షన్ గద్దల పున్నమ్మకి ఒంటరి మహిళ పెన్షన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. వారు ఈ పెన్షన్ పైనే నివసిస్తున్నారు. కాగా వీరు గ్రామంలోని అంజలి డ్వాక్రా గ్రూపులో సభ్యులుగా ఉన్నారు. ఈ గ్రూపు కు చెందిన ఒకరిద్దరూ బ్యాంకు నుండి తీసుకున్న రుణాన్ని చెల్లించకుండా పోవడంతో, స దరు గ్రూప్ సభ్యులుగా ఉన్న తమ నుండి ఆ రుణ బకాయిని రికవరీ చేసుకునే విషయం దిశలో గడిచిన 10 నెలలుగా తమ పెన్షన్ డబ్బులను డ్రా చేసుకునే అవకాశం లేకుండా బ్యాంకు మేనేజర్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు లోన్ తీసుకున్న గ్రూప్ సభ్యులు డబ్బులు కట్టేంతవరకు మీ పెన్షన్ నిలుపుదల (ఫ్రీజ్) చేస్తున్నామని బ్యాంక్ మేనేజర్ మమ్మల్ని వేధిస్తూ పెన్షన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.నెల నెల పెన్షన్ రాక ఇల్లు గడవక పస్తులు ఉంటున్నామని, బ్యాంకు కి వెళ్లి మేము బ్యాంకు కి ఎటువంటి బాకీ లేమని మాకు పెన్షన్ ఇవ్వాలని దండాలు పెట్టి వేడుకుంటునా మీ గ్రూపు సభ్యులు ఓ ఇద్దరూ డబ్బులు కట్టాలి ఆ డబ్బులు కట్టించండి లేదా బయటికి వెళ్లిపోండని దురుసుగా మాట్లాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వం వితంతువులకు,ఒంటరి మహిళలకు ఇస్తున్న పెన్షన్ ని పెన్షన్ లబ్ధిదారులమైన మేము పెన్షన్ తీసుకోకుండా తమకు సంబంధం లేని విషయంలో పెన్షన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న బ్యాంక్ మేనేజర్ తీరుపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

**-బ్యాంక్ మేనేజర్ వెంకన్న వివరణ:**

గ్రూప్ సభ్యులు తీసుకున్న రుణానికి సంబంధించి చెల్లింపులు జరగని కారణంగా పెన్షన్ చెల్లింపులు నిలుపుదల చేయడం జరిగిందని మేనేజర్ వెంకన్న తెలిపారు. బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి వారి సూచన మేరకు ఇరువురు ఖాతాదారులకు నిలుపుదల చేసిన పెన్షన్ మొత్తాలను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు.

# వచ్చేది వర్షాకాలం ... ఇంచార్జీలు ఇంకా ఎంతకాలం

**-ఖాళీగా ఉన్న పంచాయతీలలో కార్యదర్శులను నియమించరు**

**-అస్తవ్యస్తంగా పంచాయితీల పాలన**

**బూర్గంపహాడ్ ,జూన్ 3,ప్రభాతవార్త:**
వచ్చేది వర్షాకాలం పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ చూపకపోతే సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసిన నాటి నుండి ప్రత్యేక అధికారులు కార్యదర్శి పాలన సాగిస్తూ వస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారులను నియమించిన వారి జాడే పంచాయితీలలో కానరాకపోవడం విశేషం, కార్యదర్శులకు సంబంధిత అధికారుల అవసరం ఉంటేనే నేరుగా వారి వద్దకే వెళ్లాల్సి న పరిస్థితులు కనిపిస్తున్నాయి. పేరుకే గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు వారు మాత్రం పంచాయితీలలో పర్యటించరు అనేది బహిరంగ సత్యమే. అయినా మండల పంచాయితీ అధికారిగా ఓ పంచాయితీ కార్యదర్శి, ఇంచార్జ్ ఎంపీవోగా కొనసాగుతూనే ఉన్నారు. బదిలీల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపీఓ పినపాక మండల ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఒక పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 2 ఉండటంతో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు.కాగా మండలంలో ఓ మేజర్ పంచాయితీలో కార్యదర్శి బదిలీపై వెళ్లి చాలాకాలం అయినా నేటికీ అక్కడ రెగ్యులర్ కార్యదర్శి నియమించకపోవడంతో ఆ గ్రామ పంచాయితీలో పలు సమస్యలు నెలకొని ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఆ పంచాయితీ లో ఇంచార్జ్ కార్యదర్శి ఎప్పుడు వస్తారో తెలియని అయోమయం లో ఆ గ్రామ ప్రజల ఉన్నారు. ఆ గ్రామ పంచాయితీ పరిధిలో ఐ టి సి కి చెందిన పలు గోడౌన్లు నిత్యం ఏదో ఒక అవసరం పై గ్రామ పంచాయితీ అధికారులను సంప్రదించాల్సి వస్తుంది కాగా అక్కడ రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడంతో వారు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. అక్కడ ఉన్న గుమస్తానే వారికి సమాధానం ఇవ్వాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది. అసలే వచ్చేది వర్షాకాలం కావడంతో పారిశుద్ధంపై ఎంపీడబ్ల్యూ వర్కర్లపనితీరును పర్యవేక్షించే అధికారి నిత్యం అందుబాటులో ఉంటే ఆ గ్రామంలో ఏ సమస్య తలెత్తకుండా ఉంటుందని గుమస్తా అన్ని పనులు చేయాలన్న ఇబ్బందిగానే ఉంటుందని బహాటంగానే విమర్శులు వినిపిస్తున్నాయి. అలాగే ఓ పంచాయితీలో సమస్యలపై సమస్యలు వస్తుండటంతో ఆ కార్యదర్శి లాంగ్ లీవ్ పెట్టినట్లు సమాచారం. కాగా ఆ పంచాయితీకి ఇంచార్జి కార్యదర్శి దిక్కయ్యారు. మరో పంచాయితీలో ఆ కార్యదర్శి బదిలీపై వెళ్లిన నేటికీ నూతన కార్యదర్శి ఆ పంచాయితీ బాధ్యతలు చేపట్టకపోవడంతో ఆ పంచాయితీ బాధ్యతలు ఇంకొక కార్యదర్శి కి




ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆ గ్రామ పంచాయితీలలో కూడా ప్రజలు గ్రామ పంచాయితీ కార్యదర్శి అవసరం నిమిత్తం వచ్చిన సమయానికి రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. రాజకీయంగా సామాజికంగా చైతన్యవంతంగా ఉండే ఈ మండలంలో ఇక్కడ పంచాయితీ కార్యాలయంలో పని చేసేందుకు కార్యదర్శులు రావడానికి భయపడుతున్నారా లేక ఆసక్తి చూపటం లేదా లేక కార్యదర్శులను నియమించేందుకు కొరత ఉందా అనేది తెలియాల్సి ఉంది. తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ అర్హులైన అన్ని వర్గాల పేదలకు సంక్షేమం పథకాలను అందించాలనే ధృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నప్పటికీ, మండలంలో మాత్రం ప్రత్యేక అధికారులు కార్యదర్శుల పంచాయితీల పాలన అంతంత మాత్రంగానే ఉంటుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నరు. ఇకనైనా సంబంధిత జిల్లా అధికారులు చొరవ తీసుకొని మండలంలో ఖాళీగా ఉన్న పంచాయతీలలో కార్యదర్శులను నియమించాలని మండల ప్రజలు, ఆయా గ్రామ పంచాయితీల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కార్యదర్శులను నియమిస్తా రో లేదో వేచి చూడాల్సిందే ! ఇదే విషయంపై జిల్లా పంచాయతీ అధికారిని ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరేందుకు ప్రయత్నించిన స్పందించలేదు.

# మతసామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

## అదనపు డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు



**క్రైమ్ ఖమ్మం జూన్ 3 ప్రభాతవార్త :**

రానున్న బక్రీదు పండుగ పర్వదినాలను దృష్టిలో పెట్టుకొని మతసామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్ కే ఆర్ కే ప్రసాద్ రావు సూచించారు, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలోని సిపిఎల్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రాత్రి పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో కులమతాలకు అతీతంగా పరస్పర మతాలను గౌరవించుకుంటూ ముందుకు సాగాలన్నారు, మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచినజిల్లాలో సోదర భావంతో మెలిగి చట్టాన్ని అందరూ గౌరవిస్తూ సాంప్రదాయాలను పాటించాలన్నారు, త్యాగానికి ప్రతీకగా ముస్లిం జరుపుకునే బక్రీదు పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు, వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు, ప్రజలు శాంతియుతంగా సంతోషంగా పోలీసులకు సహకరించి సామూహిక సమయాల్లో ముస్లిం భారీ సంఖ్యలో సామూహిక కార్యక్రమా లు నిర్వహించుకోవాలన్నారు, ఖమ్మం కమిషనర్ పరిధిలో ఇప్పటికే పోలీసు అధికారు లకు పశువుల అక్రమ రవా ణా నివారించడానికి ప్రత్యేక చెక్పోస్టులు హోల్డింగ్ పాయింట్లు ఏర్పా టు చేశామన్నారు, పాడి ఆవులు లేక దూడలు క్రయ విక్రయాలు జరపరాదని నిబంధనలకు విరుద్ధంగా పశువుల అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచార ఇవ్వాలన్నారు, చట్టాన్ని ఎవరో కూడా తమ చేతుల్లో తీసుకోవద్దని పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని శాంతి భద్రతలకు వివాదం కలిగించే పరిస్థితులు తీసుకురావద్దన్నారు, రోడ్లమీద ట్రాఫిక్ జామ్ కాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు, ఒకవేళ మతసామరస్యానికి భంగం కలిగించిన రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీస్ శాఖ తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యలకు తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు, ఈ సమావేశంలో ఖమ్మం నగర ఏసిపి ఎస్వీ రమణమూర్తి, ఇన్స్పెక్టర్లు తాటిపాముల కరుణాకర్, బొమ్మెర బాలకృష్ణ, జిల్లెల్ల మాల మోహన్ బాబు, రడం భాను ప్రకాష్, వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మోలానా తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం నగర పాలక సంస్థ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

## -వందరోజుల కార్యాచరణ మున్సిపల్ కమిషనర్



**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 3 ప్రభాత వార్త**

ఖమ్మం నగర పాలక సంస్థ వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య నగరంలోని పలు డివిజన్లలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరాన్ని శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణంగా మార్చే దిశగా ప్రతి ఒక్కరిని భాగస్వా ములుగా చేసుకోవాలనిఅన్నారు. పర్యటనలో భాగంగా కమిషనర్ డ్రై క్లీనింగ్, బుష్ కట్టింగ్, ఓపెన్ ప్లాట్ క్లీనింగ్, మరియు దోమల నివారణ చర్యలు చేపట్టాలన్న అధికారులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా ప్రజలు నివసించే ప్రాంతాల్లో దోమల పెరుగుదల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడ నీరు నిలిచే అవకాశమున్నా వెంటనే తొలగించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే విజ్ఞప్తి కూడా చేశారు. ఎక్కడ. నీళ్లు ఆగేలా ఉన్నా అక్కడ దోమల చేరకుండా చర్యలు చేపట్టాలని అన్నారుఈ క్రమంలో 13వ, 21వ, 37వ 50వ డివిజన్లలో ప్రత్యేకంగా 20 మంది వర్కర్లతో గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి ఈ బృందాలకు ఒక ట్రాక్టర్, ఒక జెసిపి అవసరమైన పరికరాన్ని అందించి. కాలువల పూడిక తీయడం, చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి పనులు చేపడుతున్నారుఈ శుభ్రత కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ , మేయర్ , అసిస్టెంట్ కమిషనర్ , మరియు హార్టికల్చర్ ఆఫీసర్, స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో ఎటువంటి అలసత్వం తగదని, తమ విధులను సక్రమంగా నిర్వర్తించని సిబ్బంది పై తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# ఫీజుల దోపిడీని అరికట్టాలి

## మూసివేసిన ప్రభుత్వ పాఠశాలను ఓపెన్ చేయాలి
## అనుమతులు లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను రద్దు చేయాలి
## డిఈఓకు పిడిఎస్‌యు వినతి



**ఖమ్మం విద్యా విభాగం జూన్ 3, ప్రభాతవార్త:**

విద్య హక్కు చట్టం అమలు చేయాలని, అనుమతులు లేని ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలను రద్దు చేయాలని, ఫీజుల దోపిడీని అరికట్టాలని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ సత్యనారాయణ కు పి.డి.ఎస్. యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12 నుండి ప్రారంభం కాబోతున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో అనేక సమ స్యలు ఎదుర్కొంటున్నారు. వాటిని పరిష్కరించాలి మోలిక వసతులు కల్పించాలన్నారు.రెండు వేల స్కూలును మూసివేయడం అన్యాయమని అన్నారు. ఏవైతే పాఠశాలలు మూసివేశారోవాటిని రీఓపెనింగ్ చేయాలని కోరారు. ముందోస్తు గా అడ్మిషన్లు క్లాసులు నడిపిస్తున్న వీటిపై చర్యలు తీసుకోకుండా విద్య హక్కు చట్టం అమలు చేయకుండా ఇష్ట సారంగా వ్యవహరిస్తున్నారు వంటి విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్య రంగాన్ని కాపాడాల్సింది పోయి కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల వైపు అనుమతులు ఇస్తూ గురుకులాలలో సీటు వచ్చి విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకురావాలని సానుకూలతో విద్యార్థుల్ని వెనక్కి పంపిస్తున్నారు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలి వీటిని విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని , తక్షణమే ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ అజయ్ సందీప్ నాగార్జున పాల్గొన్నారు..




# ఘనంగా గిరిజన మ్యూజియం విజయోత్సవ సంబురాలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11 వసంతాలు దాటి 12 వసంతాలలోకి అడుగుపెట్టి తెలంగాణ వేడుకలు ఏ విధముగా జరుపుకున్నామో గిరిజన మ్యూజియం ప్రారంభించి 45 రోజులలో సందర్శకుల తాకిడిని చూసి విజయోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం రాత్రి గిరిజన మ్యూజియం ప్రాంగణంలో ఐటీడీఏ యూనిట్ అధికారులు సిబ్బంది ఏర్పాటుచేసిన మ్యూజియం విజయోత్సవ సభ కార్యక్రమంలో ఆయన సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం ప్రారంభించి 45 రోజులు అయింది అని ప్రజల ఆదరణ చూసి మ్యూజియంను కొత్త హంగులతో చూపారులకు ప్రతిబింబించేలా మ్యూజియం పరిధిని పెంచి పర్యాటకులకు ఆహ్లాదం అనుభూతి కలిగేలా తయారు చేయడానికి ప్రణాళికల రూపొందిస్తామని అన్నారు. మ్యూజియం అభివృద్ధి చేయడానికి నా ఒక్కడి కృషి మాత్రం కాదని అందరి సలహాలు సూచనలు తీసుకొని మ్యూజియంలోని కళాఖండాలు మరియు మట్టి ఇల్లులు బోటింగ్ పాయింట్ బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా కొత్త హంగులతో మ్యూజియంను రూపొందించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా మన మ్యూజియమును ఉదయం నుంచి సందర్శించేలా చేసి వారం పది రోజుల్లో అద్భుతమైన టూరిజం స్పాట్గా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఇతర దేశాలలో ఉన్న అనగా బీహార్ మధ్యప్రదేశ్ ఇండోర్ లో ఉన్న మ్యూజియంలు ఏ విధంగా పేరు గడించాయో ఆ స్థాయికి ఐటిడిఏ గిరిజన మ్యూజియమును తీసుకురావడానికి మా వంతు కృషి చేస్తున్నానని అన్నారు. ఐటీడీఏ మ్యూజియం ఇంత అందంగా రూపొందించడానికి ఐ టి సి మరియు నవభారత్ సంస్థ వారు సోలార్ ప్యానల్, సీసీ కెమెరాలు, క్రీడా పరికరాలు గ్రామపంచాయతీ తరుపున సిబ్బంది మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి ఈ ప్రాంగణంలో అందమైన గిరిజన మ్యూజియం ఏర్పాటు కావడానికి కృషి చేశారని, త్వరలో గిరిజన కల్చర్ కు సంబంధించిన చరిత్ర మరియు కోయ భాష పైన అధ్యయనం చేసి తప్పనిసరిగా డిస్ప్లే బోర్డులు ప్రదర్శిస్తామని, రాబోయే ఆరు నెలల్లో తప్పనిసరిగా ఈ మ్యూజియం పేరు ఖండాంతరాలకు తెలిసే విధంగా చర్యలు చేపడుతామని అన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు తిలకించారు.మ్యూజియం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన అధికారులకు, సిబ్బందికి అభినందిస్తూ మెమొంటోలు అందించారు. ట్రైబల్ మ్యూజియం నిర్మాణానికి కృషిచేసిన పిఓ కు యూనిట్ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కరన్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, రిటైర్డ్ ఈ ఈ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, డి ఈ హరీష్, టీఏ శ్రీనివాస్, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇన్చార్జి వీరాస్వామి మరియు ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఐ నాగబాబును కలిసిన మాలమహానాడు నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3 ః

మణుగూరు పోలీస్‌స్టేషన్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పాటి నాగబాబును మణుగూరు మండల మాలమహానాడు సంఘం నాయకులు మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పులజాన్, మండల అధ్యక్షులు వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, ఉపాధ్యక్షులు వేర్పుల సురేష్, కోడిరెక్కల శ్రీనివాస్, బూర్గుల వెంకటరత్నం, బూర్గుల ఉప్పలయ్య, బర్ల సురేష్, దాసరి వెంకన్న, ఉల్లోజు బాబి, దామల్ల దయాకర్, తోట ప్రసాద్,



చెలికాని రామకృష్ణ, దేగల సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# అత్యంత ఉత్సాహంగా...

**-ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు**

**- మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు, కళాకారులకు ఘన సన్మానం**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3 ః

మణుగూరు ఏరియా భద్రాద్రిస్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం రాత్రి అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఎంతగానో అలరించాయి. సీతాప్రసాద్ బృందంచే నిర్వహించిన శాస్త్రీయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రముఖ మిమిక్రీ కళాకారుడు డి.దయాకర్ స్వామి చేసిన మిమిక్రీ, ప్రముఖ సినీ, జానపద గాయకురాలు మౌనిక యాదవ్ జానపద గేయాలు, యాంకరింగ్, ఈటీవీ జబర్దస్త్ బృందం శాంతికుమార్, డాక్టర్ రాజమౌళి, శ్రీశేషు హాస్య వల్లరి, సినీ డ్యాన్స్‌లతో ఆహుతులు కేరింతలు కొట్టారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులను, కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి,



సీఎంవోఏఐ బ్రాంచి సెక్రెటరీ మదన్‌నాయక్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నేతలు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, డాక్టర్ శేషగిరిరావు, మణుగూరుఓసీపీవో శ్రీనివాసాచారి, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థికి అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3 ః



మణుగూరు మండలం బాంబేకాలనీ ఎక్సలెంట్ ఇంగ్లీషుమీడియం హైస్కూలులో చదివిన పూర్వవిద్యార్థి ఎల్.మనోజ్ ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌లో ఆలిండియా 768వ ర్యాంకు సాధించిన సందర్భంగా మనోజ్‌కు ఎక్సలెంట్ విద్యాసంస్థల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మంగళవారం ఎక్సలెంట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మనోజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ ఎండీ.యూసఫ్, కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్ యాకూబ్‌షరీఫ్, జానీమియాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న**

పినపాక ప్రభాతవార్త, జూన్ 04:



ఉపాధి హామీ పథకం లో పనిచేసిన కూలీలకు పెండింగ్ లో ఉన్న బకాయిని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల వెంకన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంను జూన్ ఆరవ తేదీన నిరసన తెలియజేస్తున్నట్లుగా తెలిపారు. కూలీలు వేతనాలు విడుదల కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అయన హెచ్చరించారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమన్ని ఉపాధి హామీ కార్మికులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ సౌకర్యం కల్పించాలి

అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 03:



మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీ లోని చింతకుంట గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో అశ్వాపురం ఎంపీడీఓ ముత్యాలరావుని కలిసి వినతిపత్రం అందచేసిన నాయకులు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎంపీడీఓ మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఈ విషయం పై ఎంక్వయిరీ చేసి రిపోర్ట్ పంపించమని లెటర్ వచ్చిందని ఈ విషయం పై అధికారులచే సర్వే చేసి రిపోర్టు పంపిస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి, అశ్వాపురం మండలం పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు మేడేపల్లి రాజేష్, మర్రి మధుసూదన్ రెడ్డి,సుందర్ రావు, నాగమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3 ః



మండలంలోని చినరావిగూడెం, అనంతారం గ్రామాల్లో మణుగూరు రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో మంగళవారం భూభారతిచట్టం-2025పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 54దరఖాస్తులు స్వీకరించినట్లు తహశీల్దార్ ఎ.నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3 ః

మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో 2025వ సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన మంగళవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో ఈ నెల 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలోని ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్(సివిల్), డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెన్స్(కోపా)లతో పాటు మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కోర్సులు మానిఫ్యాక్చరింగ్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానిఫ్యాక్చరింగ్,



ఆర్టీజియన్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ సీఅండ్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ కోర్సుల్లో ప్రవేశాలు జరుపుతున్న తెలిపారు. 10వ తరగతి పూర్తిచేసిన వారు ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చునన్నారు. ప్రవేశాలు పొందదలచినవారు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని భద్రాద్రి జిల్లా, పినపాక నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.

# ప్రశంసాపత్రాలు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3 ః



మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) నందు పనిచేసే ఇద్దరు ఉద్యోగులకు రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా ప్రశంసాపత్రాలు అందజేశారు. బీటీపీఎస్‌లో పనిచేసే టీఆర్‌వీకేఎస్ రీజనల్ నాయకులు కలకుంట్ల సంతోష్‌రెడ్డి, కడపకొండ మధులకు చీఫ్‌ఇంజనీర్ బి.బిచ్చన్న చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరిగే హింస, వేధింపులకు భయపడవద్దు



ఇల్లందు టౌన్, జూన్ 3, ప్రభాతవార్త:

ప్రస్తుత సమాజంలో మహిళలపై జరిగే హింస, వేధింపులకు భయపడవద్దని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. మంగళవారం ఇల్లందు కోర్టు ఆవరణలో మహిళలపై అఘాయిత్యాలపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని, లైంగిక వేధింపులు, గృహ హింస, వివక్ష వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు చట్టబద్ధమైన మార్గాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ సునీత మాట్లాడుతూ సఖి కేంద్రం మహిళలకు న్యాయ, వైద్య, మానసిక మరియు సామాజిక సహాయాన్ని ఒకే వేదికపై అందిస్తుందని పేర్కొన్నారు. బాధిత మహిళలు నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించేందుకు సఖిని సంప్రదించవచ్చని, 181 హెల్ప్‌లైన్ ద్వారా కూడా సహాయం పొందవచ్చన్నారు. మహిళా హక్కుల పరిరక్షణకు చట్ట పరిజ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. మహిళలపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే దిశగా ముందడుగుగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, సామాజిక కార్యకర్తలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సులాబ్ కాంటాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు, కల్పించాలి

**- కొండపల్లి శ్రీనివాస్**



ఇల్లందు, అర్బన్, జూన్ 03, ప్రభుతవార్త :

ఇల్లందులోని సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మంగళవారం వివిధ సులాబ్ కాంప్లెక్స్ వద్ద ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూసింగరేణి వ్యాప్తంగా సుమారు 200 మంది సులబ్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్‌ఏజెన్సీ ఆధ్వర్యంలోవిధులునిర్వహిస్తున్నారు. ఒక్కొక్క సులబ్ కాంప్లెక్స్ కు సింగరేణి యాజమాన్యం నెలకు 25వేల రూపాయలు సులబ్ ఇంటర్నేషనల్ సర్వీస్ ఏజెన్సీకి చెల్లిస్తున్నది.కానీ సులబ్ కార్మికులకు ఎలాంటి చట్టబద్ధ (ఈ ఎస్ ఐ) (పి ఎఫ్) లీవులు,పండగ సెలవులు, అమలు చేయటం లేదు వీరి సమస్య పరిష్కారం కొరకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో జూన్ 5న సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా చేయాలని పిలుపునిచ్చింది. సులబ్ కార్మికుల హక్కుల సాధనకై జరుగు ఈ ధర్నాను వివంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇల్లందులో పనిచేస్తున్న సులబ్ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం. సులబ్ కాంప్లెక్స్ లనుమరమ్మత్తులుచేయకపోవడం సరైనది కాదని అన్నారు. వెంటనే వారి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి.రాసుద్దిన్, ఏ. మహేందర్, శాంతక్క, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు..

ఇల్లందుటౌన్, జూన్ 3, ప్రభాతవార్త:



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా బావ్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా శ్రీ సువర్చల సహిత అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీను, తోట లలిత శారదా, టిబిజికెఎస్ నాయకుడు ఎస్. రంగనాథ్, బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, మునిగంటి శివ, కడంగంచి వీరస్వామి, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, రామ్ లాల్ పాసి, అజ్మీరా నరేష్, సోమన్న, నందు, బోడ రమేష్, శ్రీనివాస్, మాలోత్ రాము, అజ్మీరా రాందాస్, భూక్యా శ్రీను, ధరావత్ రమేష్, నెమలి నిఖిల్, ఉపేందర్, ఈదుల ముత్తయ్య, బజారు సత్యనారాయణ, వార రమేష్, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**- జూన్ 14న హైదరాబాదులో అఖిలపక్షం మహా ధర్నాను జయప్రదం చేయండి**

**- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు**

ఇల్లందు, అర్బన్, జూన్ 3, ప్రభాతవార్త :




ఇల్లెందు మండల కొమరారంలో మంగళవారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నిర్వహించిన సదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడూతూ.. ఆపరేషన్, కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని కోరుతూ జూన్14న హైదరాబాదులో అఖిలపక్షం ఆధ్వర్యంలో జరుగుమహాధర్నాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు పిలుపునిచ్చారు. ఖనిజ సంపదనుకార్పొరేట్పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను, మావోయిస్టును హతమారుస్తున్నారని విమర్శించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను రద్దుచేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. జూన్ 14న హైదరాబాదులో అఖిలపక్షం నిర్వహించే మహాధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫారం రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు, జిల్లా కన్వీనర్, మోకాళ్ళరమేష్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు యదల్లపల్లి సత్యం, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, మాజీ సర్పంచులు వి.సరోజన, మోకాళ్ళకృష్ణ, వి.శ్రీను, బి.సంతు, పివైఎల్ జిల్లా అధ్యక్షులు చింత నరసింహారావు, రాష్ట్ర నాయకులు వాంకుడోత్ మోతీలాల్, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు కల్తీ కోటమ్మ, బి.వెంకటమ్మ, న్యూడెమోక్రసీ మండల నాయకులు జోగాకృష్ణ, మాలు, ఎల్.చినస్వామి, పూనెంలక్ష్మీనారాయణ, పూణెంకోటయ్య, తొగరసామెల్, కల్తి సీతారాములు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇండ్లలో నాణ్యత పాటించాలి: ఎమ్మెల్యే కోరం

ఇల్లందు, జూన్ 3, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇంటి నిర్మాణాలు త్వరగా ప్రారంభించేలా చూడాలన్నారు. అదేవిదంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకరయ్య, మున్సిపల్ సిబ్బంది, వార్డు సభ్యులు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ఇల్లందు టౌన్, జూన్ 3, ప్రభాతవార్త:



గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. మంగళవారం స్థానిక జగదాంబ సెంటర్ లో గంజాయి నిర్ములన, హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రేపటి సమాజం ఆరోగ్యవంతంగా ఉండాలంటే యువత మాదకద్రవ్యాల బారిన పడవద్దన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు బానోత్ సూర్య, శ్రీనివాస్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టీవీ చౌదరి ఆరవ వర్ధంతి వేడుకలు

ఇల్లందు, అర్బన్, జూన్ 3, ప్రభుతవార్త :

టీవీ చౌదరి ఆరవ వర్ధంతి వేడుకలను మంగళవారం విటల్ రావ్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కే సారయ్య మాట్లాడుతూ టీవీ చౌదరి రాష్ట్ర వ్యవసాయ సంఘం నాయకునిగా రైతులకు విశేషమైన సేవలు అందించారు. సిపిఐ పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారు. 14 సంవత్సరాలు సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఉంటూ జిల్లాలో సిపిఐ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, బొల్లి కొమరయ్య, నెల్లికొమరయ్య,షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి భూభారతి గ్రామసభ

**ఆర్డీవో దామోదర్ రావు,తాసిల్దార్ శిరీష**

బూర్గం పహాడ్, జూన్ 4,ప్రభాతవార్త:



భూ సమస్యల పరిష్కారానికి నూతన భూభారతి చట్టం ద్వారా గ్రామసభలు ఏర్పాటు చేశారని ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ శిరీష అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూభారతి చట్టం అమలులో భాగంగా మంగళవారం గ్రామసభల ద్వారా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం లో తాసిల్దార్ శిరీష అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఇర వెండి గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీపీ ఎస్ పాఠశాల నందు డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాలలోని భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరించారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ సభలో మొత్తం 101 దరఖాస్తులు స్వీకరించారు. ఇర వెండి గ్రామసభలో 123 దరఖాస్తులు స్వీకరించారు. పలు రకాల సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ గ్రామ సభకు ఆర్డీవో దామోదర్ రావు హాజరయ్యారు. గత ప్రభుత్వం రూపొందించిన ధరణిలో కొన్ని భూములు పహానిలో ఉన్నప్పటికీ ఆన్లైన్లో నమోదు కాలేదని మరికొందరికి భూమి ఉన్న నూతనపడ్డ ఉండలేదని పుణ్యభూమిలో కొత్త భూమి ఆన్లైన్ లో నమోదయి మిగతా భూమి నమోదు కాలేదని రైతులు వారి దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు స్పందిస్తూ భూ సమస్యల పరిష్కారానికి నూతన భూభారతి చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. నేడు ముసలిమడుగు, మోతే పట్టి నగర్ గ్రామపంచాయతీలలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నారు. గ్రామసభలలో గ్రామపంచాయతీ కార్యదర్శి బాలయ్య, ఆర్ ఐ నరసింహారావు ,రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలంలో ప్రారంభమైన భూభారతిపై రెవెన్యూ అవగాహన సదస్సులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పై రెవెన్యూ సద స్సులు దుమ్ము గూడెం మండ లంలోని బి.కొత్తగూడెం, తూరు బాక, గ్రామపంచాయతీలలో ఇన్చార్జి తాసిల్దార్ జగదీష్ ప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు మంగళవారం ప్రారంభమయ్యాయి. గతంలో ధరణి పోర్టల్ ద్వారా నెలకొని ఉన్న భూ సమస్యలు పరిష్కరించుట కోసం భవిష్యత్తులో భూతగాదాలు లేకుండా ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు దుమ్ముగూడెం మండలంలో సోమవారం నుండి గ్రామపంచాయతీల వారీగా రెవెన్యూ సదస్సులను రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. తొలుత దుమ్ముగూడెం మండలంలో రెండు గ్రామపంచాయతీలో 34 దరఖాస్తులను రైతుల వద్ద నుండి అధికారులు స్వీకరించారు. ఇదిలా ఉండగా బుధవారం నరసాపురం పాత మారేడు బాక గ్రామపంచాయతీలలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుట కోసం సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిథావర్ కల్లూరి వెంకటేశ్వర్లు పలువురు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు లకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో రామకృష్ణ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, పలువురు గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటిమడుగులో రెవెన్యూ సదస్సు

అశ్వారావుపేట రూరల్, జూన్ 3 ప్రభాతవార్త:




మండల పరిధిలోని గుంటిమడుగు గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ సదస్సులను చేపట్టింది. ఈ సదస్సులో రైతులు తమ భూ సమస్యలకు నిర్దేశించబడిన దరఖాస్తుఫారంలో దరఖాస్తు చేసుకొని వాటి పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులో అధికారులకు అందజేశారు. ఈ క్రమంలో పలువురు అధికారులకు సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను సమర్పించడం జరిగింది.

## ఉచిత ఉపాధి, శిక్షణల కొరకు ఐటిఐ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభం

**-ఐటీఐ కృష్ణసాగర్ ఐటిఐ ప్రిన్సిపాల్ ధర్మాచారి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణ విభాగం ప్రకారం, రాష్ట్రంలోని ప్రభుత్వ/ప్రైవేట్, మైనార్టీ ఐ టిఐలు, ఆధునిక సాంకేతిక కేంద్రాలలో (ఏటీసీస్) ఆగస్టు 2025 సేషన్ కు ఐటిఐ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభించ బడ్డాయని కృష్ణ సాగర్ ఐటిఐ ప్రిన్సిపాల్ ధర్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ లో ప్రవేశానికి 10వ తరగతి/ఎనిమిదో తరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని, అభ్యర్థులు 01 ఆగస్టు 2025 నాటికి కనీసం 14 సంవత్సరాలు వయసు కలిగి ఉండాలని, గరిష్ట వయోపరిమితి లేదని, అన్ని అసలు సర్టిఫికెట్లను స్కాన్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, అభ్యర్థులు ఒకే దరఖాస్తు ద్వారా రాష్ట్రంలోని ఏదైనా ఐటిఐ/తిగిది కు వెబ్ ఆప్షన్ల ద్వారా ఎంపిక అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. దరఖాస్తు చేసే విధానం వెబ్సైట్ (ఐటీఐ.తెలంగాణ.జీవోవి.ఇన్) ద్వారా ఈనెల 02 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు చేసుకోవాలని, దరఖాస్తు ఫీజు రూ.100లు ఉంటుందని, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి తప్పనిసరిగా ఇవ్వాలని, దరఖాస్తులో ఇచ్చిన సమాచారం మారితే సీటు రద్దు అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం, వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించ బడతాయని, ఎంపికైన అభ్యర్థులకు రిజిస్టర్ మొబైల్ నెంబర్కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇవ్వబడుతుందని అన్నారు. అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తగిన ధ్రువపత్రాలతో తొందరగా దరఖాస్తులు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ ఐటిఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ను సంప్రదించాలని అన్నారు.

## మంత్రముగ్ధులను చేసిన హనుమాన్‌చాలీసా పారాయణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్యాత్మిక 3 రోజుల కార్యక్రమంలో భాగంగా భద్రాచలం పట్టణంలోని శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్యం స్వామి వారి ఆలయంలో టీటీడీ స్వర రాగ సుధ భజన మండలి వారిచే 11 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ పారాయణ కార్యక్రమం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మాగంటి రమేష్, అర్చకులు వెంకటరత్నం, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే జారే

దమ్మపేట, జూన్ 3 ప్రభాతవార్త



దమ్మపేట మండలం మల్కారం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంజూరి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంజూరి అయిన ఇళ్లను లబ్దిదారుల త్వరగా ప్రారంభించి నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని సూచించడం జరిగింది. లబ్దిదారులలో ద్వారా సంఘ సభ్యులైన మహిళలకు ఇంటి నిర్మాణం కోసం లక్ష రూపాయల రుణ మంజూరి చేపిస్తానని ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఇల్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి మన ప్రియతమ నాయకులు జారే ఆదినారాయణకి మా కుటుంబాల తరపున రుణపడి ఉంటామని లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వారితోపాటు శ్రీరాముల ప్రసాద్, బుద్దే కోటేశ్వరరావు, దిశా కమిటీ సభ్యురాలు ఏసు మని, మల్కారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిగ్గం వెంకటేశ్వరరావు, మోత్కూరి రామ దుర్గారావు, పల్లయ్య, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట రూరల్, జూన్ 3 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. దమ్మపేట మండలం రాచూరుపల్లి, నాచారం గ్రామపంచాయతీలలో జరిగిన రెవిన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణి వ్యవస్థ వల్ల అనేక రకాలుగా ప్రజలు భూ సమస్యలు ఎదుర్కొన్నారని, భూముల రిజిస్ట్రేషన్లు, హక్కుల నిర్ధారణ, రికార్డు నిర్వహణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేక రైతులు, భూస్వాములు ఇబ్బందులు గురి అయ్యారన్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత భూభారతి అనే కొత్త పారదర్శకమైన ప్రజల మేలు కాంక్షించే చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. దీనికి ప్రజలు మద్దతు లభించిందన్నారు. ఇప్పుడు జూన్ మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో భూభారతి అవగాహన సదస్సు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ సదస్సులలో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు ,విధివిధానాలు వివరించబడతాయన్నారు. ధరణి చట్టం వల్ల నష్టపోయిన వారు అన్యాయానికి గురైన తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించే రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల రూపంలో సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చని తెలిపారు. వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కరాటే టోర్నమెంట్ విజేతలను అభినందించిన వైస్ చైర్మన్ ముళ్ళపాటి

**వైరా, జూన్ 03, ప్రభాతవార్త:**

హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే టోర్నమెంట్‌లో ఏబిఎస్‌కెవో కరాటే అసోసియేషన్ వైరా కరాటే మాస్టర్ రఘు ఆధ్వర్యంలో 1 గోల్డ్, 3 సిల్వర్, 9 బ్రౌన్ మెడల్ సాధించిన చిన్నారులను వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు అభినందించారు. వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ రఘు మాస్టర్ ఆధ్వర్యంలో బాలబాలికలను హైదరాబాద్ దగ్గరుండి ఆడించి మన వైరాకు మెడల్ సాధించినందుకు ఏబిఎస్‌కెవో కరాటే చిన్నగోపతి సైదులు మాస్టర్ రఘును ప్రత్యేకంగా అభినందించారు. గత 13 సంవత్సరాలుగా రఘు పిల్లలకు కరాటే నేర్పుతూ పిల్లలను ఉత్తేజపరుస్తూ పిల్లలు శారీరకంగా మానసికంగా ధృడంగా ఉండాలని మంచి సంకల్పంతో రఘు ఉచిత కరాటే క్లాసులు చెబుతున్నారు. తాను చెప్పిన క్లాసులు నేషనల్ వరకు వెళ్లడం అందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ముున్ముందు



మరెన్నో నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొనాలని వైరాకి మంచి పేరు తేవాలని, రఘుని ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రఘుతో పాటు మాస్టర్ గోపి, చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతోనే భూ సమస్యల పరిష్కారం

- స్నానాల లక్ష్మీపురంలో భూభారతి సమస్యల పరిష్కారం
- స్నానాల లక్ష్మీపురంలో భూభారతి రెవెన్యూ సదస్సు

**వైరా, జూన్ 03, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సును స్నానాల లక్ష్మీపురంలో వైరా తహశీలానదర్ కెవి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. భూభారతి చట్టంతో అనేక రకాల రైతులకు సమస్యలు పరిష్కారమవుతాయని, లక్ష్మీపురంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ అన్నారు. భూమి హక్కుల సమస్యల పరిష్కారం కోసం గ్రామానికి అధికారులు రావడంతో వివిధ రకాల భూ సమస్యలతో 31 మంది ప్రజల నుండి సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి దరఖాస్తుకు రసీదును అందించారు. ఆగస్ట్15లోగా భూ



సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిదావర్‌లు శ్రీకాంత్ విక్రమ్, పంచాయతీ కార్యదర్శి ఆర్.భారతి, వైరా ప్రాజెక్ట కమిటీ మాజీ చైర్మన్ దొడ్డా పుల్లయ్య, స్నానాల లక్ష్మీపురం, మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, అడుసుమల్లి గణేష్, మల్లు పట్టయ్య, నూతి వెంకటేశ్వరరావు, చిట్టోజి వెంకటాచారి, తాళ్లూరి పుల్లారావు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారంకోసమే రెవిన్యూ సదస్సులు: తహసీల్దార్ రాము

**కొణిజర్ల జూన్ 03 ప్రభాతవార్త :**

భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా అమలులో భాగంగానే గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని స్థానిక కొణిజర్ల మండల అదనపు తహసీల్దార్ జి రాము అన్నారు. మంగళవారం తనికెళ్ళ, అమ్మపాలెం గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. భూమి ఉన్న వ్యవసాయ దారులు తమ దరఖాస్తులను తహసీల్దార్, ఆర్ఐ లకు వారి వారి సమస్యలు తెలిపి అందజేసినారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యల సత్వర పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, భూమి ఉన్న ప్రతి వక్కరు ఏమైనా సమస్యలు, సందేహాలున్నా అధికారులను అడిగి తెలుసుకోవాలని, దరఖాస్తు చేసుకోవాలని, ఒక వేల ఇదివరకే దరఖాస్తు చేసుకున్నా పూర్తి వివరాలను సైతం మరలా దరఖాస్తులో పేర్కొన్న విదంగా పూర్తి సమాచారంతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపి, భూముల క్రమంబద్ధీకరణ కాని వారు, సాగులో ఉన్న భూములు నిషేధిత జాబితాలో ఉన్నవారు, ఓఆర్సి రాని ఇనాం భూముల రైతులు, టెనెన్సీ ధ్రువపత్రాలు రానివారు, గతంలో సదా బైనామ కోసం దరఖాస్తు చేసుకున్న వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని, కొత్త పట్టాదారు పాసు పుస్తకంలో తప్పులున్నా, మార్పులు, చేర్పులుకై సవరణలు చేసుకోవాలన్నా దరఖాస్తు చేసుకోవాలని, మండల పరిధిలో గల గ్రామాల్లో భూమి ఉన్న వ్యవసాయ దారులందరు భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని సూచించి, ఒకవేళ దరఖాస్తు దారులు అందుబాటులో లేనియడల ఈ నెల 18లోపు దరఖాస్తులు సంబందిత అధికారులకు అందజేయాలని కోరినారు. మంగళవారం ఒక్కరోజే తనికెళ్ళ గ్రామంలో 219, అమ్మపాలెం గ్రామంలో 93 దరఖాస్తులు వచ్చినాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు టి.అశోక్ కుమార్ సిహెచ్ రమేష్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## విత్తనోత్పత్తి కొరకు రైతులకు విత్తనాలు పంపిణీ

- కామేపల్లి ఏవో బి.తారా దేవి

**కామేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:**



కామేపల్లి రైతు వేదిక లో కామేపల్లి మండలానికి వితనోత్పత్తి కొరకు వచ్చిన విత్తనాల పంపి ణీ కార్యక్రమంలో భాగంగా వరి 26 పాకెట్స్( 10 కేజీలవి) వరంగల్ 44 సిద్ధి రకం ,ఎంజిజి 385 రకం, పెసర 3 కిలోల వి 13 ప్యాకెట్లు మండలంలోని 13 రెవె న్యూ గ్రామాల రైతులకు మంగళవారం పంపిణీ చేశారు. విత్తనాలను రైతులు విత్తన ఉత్పత్తి కొరకు పండించుకుని అట్టి విత్తనాలను తమ పంటలకు వాడుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో కొండాయి గూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హ నుమంతరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ద మ్మాలపాటి సత్యనారాయణ, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, తాళ్లగూడెం మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, మండల వ్యవసాయ శాఖ అ ధికారి బి.తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు బి.శ్రీ కన్య, జి.ఉష, జి.దీపక్ రెడ్డి ,బి.జగదీశ్వర్, పి.వేధిత, కామేపల్లి సొసైటీ సీఈవో గాదె నాగయ్య, రైతులు అంతోటి అచ్చయ్య, భూక్యా సీతారాము లు, కాకర్ల వెంకటేశ్వర్లు, మాలోత్ బావ్ సింగ్, బానోత్ లీల, అజ్మీరా భారతి తదిత రులు పాల్గొన్నారు.

## శోభారాణికి నివాళులర్పించిన ఐజెయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త**

ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన దాసరి శోభారాణి చిత్రపటానికి ఐజెయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మొహిద్దీన్ నివాళులర్పించారు. మంగళవారం వారు ఐజేయూ జిల్లా కమిటి సభ్యులు దాసరి శ్రీనివాసరావును శోభారాణి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆత్మస్థైరంతో ముందుకు సాగాలని కోరుతూ సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ



కార్యక్రమంలో శ్రీనివాస్, గోపి, ఏపూరి రాజారావు, ఎండి బహదూర్, రవితేజ, పాటిబండ్ల మహేష్, గొడ్ల బాబూరావు, దేవబత్తిని సీతారాములు, కె. నిర్మల్‌రాజు, పగడాల వెంకట కృష్ణ పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నాయి బ్రాహ్మణులు సంఘం పరిష్ఠత కోసం కృషి చేయాలి

- మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షులుగా అభి
- పట్టణ అధ్యక్షులుగా రాచమళ్ళ

**తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త :**



నాయి బ్రాహ్మణులు సంఘం పరిష్ఠత కోసం కృషి చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కన్వీనర్ నంద్యాల నరసింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడలో జరిగిన నాయి బ్రాహ్మణుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయడం లేదని సమస్యలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో తల్లాడ పట్టణ అధ్యక్షులుగా రాచమళ్ళ పెద్దబ్బాయ్, ప్రధాన కార్యదర్శిగా రాచమళ్ళ శివ, ఉపాధ్యక్షులుగా రాచమళ్ళ అప్పారావులు ఎన్నుకోగా, మండల అధ్యక్షులుగా రాచమళ్ళ వెంకటేశ్వర్లు (అభి), ప్రధాన కార్యదర్శిగా కుర్నవల్లికి చెందిన కొప్పెర్ల రామారావు, ఉపాధ్యక్షులుగా రామకృష్ణలు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాలను నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుకాణాలు మూసివేసి ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కొలిపోక గౌస్‌బాబు, పాకలపాటి శ్రీనివాసరావు, సైదుబాబు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో శేషజీవితం గడపాలి

- తనతో కలిసి పదవీ విరమణ పొందిన మిత్రుడికి మంత్రి సూచన

**తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త**

విశ్రాంత జీవితం ఆరోగ్యంగా గడపాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మిత్రుడు బొగ్గుల వెంకట్రామిరెడ్డికి సూచించారు. ఇంటర్‌లో కలిసి తనతో కలిసి చదువుకున్న గృహ నిర్మాణశాఖ వర్క్ ఇన్స్‌పెక్టర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు అయిన బొగ్గుల వెంకటరామిరెడ్డి 41 సంవత్సరాల పాటు పనిచేసి పదవీ విరమణ పొందగా మంగళవారం మంత్రి ఆయన ఇంటిని సందర్శించి, కుటుంబ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 41 సంవత్సరాల పాటు సంస్థలో సంస్థ మనుగడ కోసం పోరాటాలు చేసి, పదవీ విరమణ పొందావని, ప్రస్తుతం శేష జీవితం కుటుంబ సభ్యులతో గడపాలని ఆకాంక్షించారు. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను ఓ మిత్రుడిగా నా దృష్టికి తీసుకురావడం వాటిని పరిష్కరించడంతో ఇద్దరికి ఉన్న సానిహిత్యం గొప్పగా ముగిసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మంత్రికి అభినందనలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్ళకు ప్రభుత్వం ద్వారా ఇసుక సరఫరా...

- ఒక్కో ఇంటికి రూ.700 చొప్పున 12 ట్రాక్టర్లు ఇసుక
- సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఇసుక డంపింగ్
- పైలెట్ ప్రాజెక్టు గ్రామాల్లో వేగంగా జరుగుతున్న నిర్మాణాలు
- ప్రభాతవార్తతో ఆర్డీవో రాజేంద్ర గౌడ్



**సత్తుపల్లి జూన్ 3 ప్రభాతవార్త:**

పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయ లు మంజూరు చేస్తూ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. పేదోడు సొంతంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి 12 ట్రాక్టర్లు ఇసుక ఒక్కో ట్రాక్టరు కి రూ700 రూపాయలు చొప్పున లబ్ధిదారులు వద్ద కట్టించుకొని ఇసుక సరఫరా చేయుచున్నట్లు కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ సోమవారం ప్రభాతవార్త తో చెప్పారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో ఇసుక డంపింగ్ చేయనున్నట్లు ఆర్డీవో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఏం సూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, మండలాల్లోని ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శుల నుంచి అనుమతి పత్రాలు ద్వారా ఇసుక సరఫరా చేయుచున్నట్లు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు గ్రామాల్లో వేగంగా నిర్మాణాలు.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు చొప్పున తొలి విడతలో మంజూరు చేయడం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గంలో మంజూరైన 3500, ఇళ్లలో 3200 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేసి అయ్యా గ్రామాల్లో లబ్ధిదారులతో ముందుగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని ఇట్టి నిర్మాణాలు సైతం వేగంగా జరుగుతున్నాయని ఆర్డిఓ రాజేందర్ గౌడ్ తెలిపారు. ఈ దిగువ తెలిపిన మండలానికి ఒక గ్రామాన్నివైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగింది. సత్తుపల్లి మండలంలో కొత్తూరు గ్రామం లో 81 ఇల్లు, ఏం సూర్ మండలం కేజీ మల్యాల గ్రామంలో 77 ఇల్లు, పెనుబల్లి మండలం ఏరుగట్ల రామచంద్రాపురం గ్రామంలో 28 ఏళ్ళు, కల్లూరు మండలం తూర్పు లోకారంలో 50 ఇల్లు, తల్లాడ మండలం కొడవటిమెట్ట గ్రామంలో 15 ఇల్లు మొత్తం పైలెట్ గ్రామాల్లో 258 ఇండ్లుబేస్ మట్టం లెవల్లో వేగంగా ఇల్లు నిర్మాణాలు జరుగుతున్నాయని, మిగతా 183 ఇల్లు వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయని ఆర్డీవో తెలిపారు. పైన తెలిపిన పైలెట్ ప్రాజెక్టు గ్రామాల్లో మహిళా సంఘాల వారికి 60 మందిని ఎంపిక చేసి బ్యాంకుల ద్వారా వారికి 60 లక్షల రూపాయలు ఇప్పించి వారి ద్వారా కొన్ని ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా నిర్మిస్తున్నామని ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ తెలిపారు. నాలుగు విడతల్లో ఇల్లు నిర్మించుకున్నపేదోడికి ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న 5 లక్షల రూపాయలు గాను ఇప్పటివరకు బేస్మెంట్ లెవల్ కి పూర్తయిన వారికి లక్ష రూపాయలు చొప్పున లబ్ధిదారులు ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో సత్తుపల్లి నియోజకవర్గం నెంబర్ వన్ స్థానంలో నడుస్తుందని ఈ సందర్భంగా ఆర్డీవో రాజేంద్ర గౌడ్ తెలిపారు. పక్కన తాసిల్దార్ పున్నం సత్యనారాయణ ఉన్నారు.




## బడి బాట స్వచంద ప్రచార బైక్ యాత్ర ప్రారంభం

**కల్లూరు, జూన్ 03, ప్రభాతవార్త:**




కల్లూరు మండలం చెన్నూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ చేపట్టిన బడిబాట ప్రచార బైక్ యాత్ర ను ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుండి బడి బాట బైక్ యాత్ర ను చేస్తున్నానని దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య పెంచడమే అని, తల్లిదండ్రులను కలసి ప్రభుత్వం అందించే సౌకర్యాలు తెలియజేసి మైక్ ద్వారా కరపత్రాల ద్వారా ప్రచారం చేసి ,ఆట పాటలతో కూడిన ఒత్తిడి లేని గుణాత్మక విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని కాబట్టి మీ పిల్లలను మీ ఊరి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి అని కోరుతున్నామని తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ స్వచంద గా ఈ బడి బాట ప్రచార యాత్ర చేస్తున్న సుధాకర్ ను అభినందించి పిల్లందరూ మీ ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సి న బాధ్యత అందరికీ ఉందని తెలుపుతూ సుధాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మండలం విద్యాశాఖాధికారిని పి. నివేదిత, కల్లూరు మండల పీఆర్టీయు అధ్యక్షులు పాకాల రమేష్, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులో 113 దరఖాస్తులు...

- తొలి రోజు సదస్సు విజయవంతం...

**సత్తుపల్లి జూన్ 3 ప్రభాతవార్త :**






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలు చేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ గ్రామాల్లో మంగళవారం నుండి రెవిన్యూ సదస్సు లు ప్రారంభించడం జరిగింది. ఈ సదస్సు లు మూడవ తేదీ నుండి ఈ నెల 18వ తేదీ వరకు గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రెవెన్యూ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఈ సదస్సు ల నిర్వహించడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు సత్తుపల్లి మండలంలో రెండు టీములుగా ఏర్పాటు చేసి ఒక టీముకు తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, రెండో టీంకు డిప్యూటీ తాసిల్దార్ ఏ శివకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సు లు ప్రారంభించారు. రేగళ్లపాడు, గ్రామంలో తాసిల్దార్ పున్నం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో 73 దరఖాస్తులు రాగా, కిష్టారం గ్రామ సదస్సు లో డిటి శివకుమార్ నిర్వహించిన సదస్సు లో 40 దరఖాస్తులు రైతుల నుంచి వచ్చినట్లు మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. తొలి రోజు పై గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సు లో ప్రశాంతంగా జరిగాయి.

### నేటి నుండి గ్రామాల్లోజరిగే సదస్సులో వివరాలు...

ఈ దిగువ తెలిపిన గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లు అయ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని తాసిల్దారు పి.సత్యనారాయణ తెలిపారు. బుధవారం యాతాలకుంట కొమ్మేపల్లి,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సెంటర్లో, ఐదో తేదీ రుద్రాక్ష పల్లి,సిద్ధారం, ఆరో తేదీ బుగ్గపాడు , గౌరి గూడెం, 9వ తేదీ కాకర్లపల్లి, కొత్తూరు, పదవ తేదీ రామనగరం, రేజర్ల, 11వ తేదీ గంగారం, తుంబూరు, 12వ తేదీ నారాయణపురం, కిష్టాపురం, 13వ తేదీ పాకల గూడెం, సదాశివుని పాలెం, 16వ తేదీ రామ గోవిందాపురం చెరుకుపల్లి, 17వ తేదీ తాళ్లమడ, సత్తుపల్లి రెవెన్యూ మున్సిపాలిటీ, 18వ తేదీ బేతుపల్లి, అయ్యగారు పేట రెవిన్యూ మున్సిపాలిటీ, పై గ్రామాల్లో ఆయా తేదీల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జరిగే రెవెన్యూ సదస్సు లకు రైతులు హాజరై భూ సమస్యలు ఉన్నటువంటి వారు దరఖాస్తు రూపేనా అధికారులకు అందజేయవలసిందిగా తాసిల్దార్ పున్నం సత్యనారాయణ కోరుతున్నారు.

## నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తం

**పెనుబల్లి, జూన్ 03, ప్రభాతవార్త:**

రైతులు తమ పొలాల్లో నాణ్యమైన విత్తనాలను నాటితే అవి రైతులకు నేస్తంగా మారుతాయని కల్లూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వర రావు అన్నారు. మంగళవారం పెనుబల్లి లోని రైతు వేదిక లో జరిగిన రైతుల సమావేశం లో ఆయన పాల్గొన్నారు.వ్యవసాయ మార్కెట్ నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అని వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, వ్యవసాయ శాఖ సంయుక్తముగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని డబ్ల్యూ . జి. ఎల్. 44 వరి మినీ కిట్ మరియు ఎం.జి.జి 385 మినీ కిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు ఎవరికి వారు తయారు చేసుకుని విత్తనాలు విషయంలో స్వయం ప్రతిపత్తి సాధించాలని నలుగురికి విత్తనాలు పంచాలని పిలుపునిచ్చారు. కాబట్టి ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పంది. వెంకటేశ్వర రావు, చీకటి రామారావు, మాలోతు రాధాకృష్ణ, గోగినేని రమేష్, మోరంపూడి బాబు రావు, స్థానిక వ్యవసాయ అధికారి ప్రసాద రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు కె. నరేష్, లక్ష్మీ భవాని, జి నాగ రాజు, కుమారి షర్మిద, ఎన్. ఎస్. వి. సమంత, హర్ష నందిని , సిహెచ్.బుచ్చిబాబు పాల్గొన్నారు.



## ఉచిత మజ్జిగ పంపిణీ

**కల్లూరు, జూన్ 03, ప్రభాతవార్త:**

వేసవిలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి వడదెబ్బ నుండి ఉపశమనం కల్పించాలనే సంకల్పంతో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టిజిఐ డిసి చైర్మన్ మువ్వా విజయబాబు ముఖ్య అనుచరులు కాటేపల్లి కిరణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తన దాతృత్వంతో కల్లూరు బస్టాండులో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరఫున కాటేపల్లి కిరణ్ కుమార్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఆనందంగా, సంతోషకరంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. మజ్జిగ దాత కాటేపల్లి కిరణ్ కుమార్, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## వేంసూర్ హైస్కూల్ హెచ్ఎంగా బి.కె నరసింహారావు నియామకం

**వేంసూర్, జూన్ 3, ప్రభాతవార్త:**



వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా బి.కె.నరసింహారావు ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ప్రధానోపాధ్యాయులుగా ఉ న్న సి హెచ్.సుధాకర్ రెడ్డి మూడు నెలలు సెలవుపై జర్మనీ వెళ్ళడం జరిగింది.

## కార్మిక నేతకు రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అండ

**వేంసూర్, జూన్ 3, ప్రభాతవార్త:**

సీఐటీయూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ఎడమ కాలుకు ఫ్యాక్చర్ అవగా మే 19 న వైద్యులు సర్జరీ చేశారు. అనంతరం చెకప్ కోసం ఖమ్మం నగరంలోని శివ ఆర్థోపెడిక్ ఆసుపత్రికి మంగళవారం వెళ్లగా ఆసుపత్రిలో వెంకటేశ్వరీ ను సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముద్నా శ్రీనివాసరావు,జిల్లా అధ్యక్షులు దోనోజు లక్ష్మయ్య,సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు లు కలసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ధైర్యం తో వుంటే ఎంతటి సమస్యనైనా ఎదుర్కోవచ్చని మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం ఖర్చుల కోసం కొంత ఆర్థిక సాయం,కొన్ని మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి డంకర శ్రీను, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ప్రారంభమైన భూ భారతి రెవెన్యూ సదస్సులు

**- భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సులు**

**- తాసిల్దార్ ఎస్.సంపత్ కుమార్**

కారేపల్లి, జూన్ 03 (ప్రభాతవార్త) :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి సదస్సు మంగళవారం సింగరేణి మండల పరిధిలో ప్రారంభమైంది.కారేపల్లి మండలంలోని గ్రామపంచాయతీ,గిద్ద వారి గడెం,వెంకటయ్య తండాలో భూమి సమస్యల వివరాలను తెలుపుతూ వ్యవసాయదారులు తమ దరఖాస్తులను తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ కు అందజేశారు.పెండింగ్ దరఖాస్తులను ఇదివరకే చేసినప్పటికీ వాటి పూర్తి వివరాలను సైతం మరల దరఖాస్తులో పేర్కొన్న విధంగా పూర్తి సమాచారంతో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మార్వో సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాస్తవంగా సాగులో ఉన్న భూమి కంటే పాసు పుస్తకంలో తక్కువగా నమోదు ఉన్నవారు. సాగులో ఉన్న భూములు నిషేధిత జాబితాలో ఉన్నవారు. క్రమబద్ధీకరణ కాని వారు. ఓఆర్సి రాని ఇనాం భూములు పొందిన రైతులు, టెనెన్సీ ధ్రువపత్రాలు రానివారు సర్వే డివిజన్ సమస్యలు ఉన్నవారు, భూసేకరణ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని తెలిపారు. పాసు పుస్తకంలో ఉన్న సర్వే నంబర్లలో సవరణ, పాసుపుస్తకం లో సర్వేనెంబర్ లేకున్నా,వారసత్వం, భాగం పంపకాలు,సాదా బై నామ కొనుగోలు, పట్టాదారు వివరాలు,పట్టా హక్కుల గురించి లేదా ఇతరులపై ఎలాంటి సందేహాలు ఉన్న వాటిని ఈ సదస్సులో నివృత్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయదారులు మండల పరిధిలో జరిగే భూభారతి సదస్సును రైతులు ఉపయోగించుకొని తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.దరఖాస్తుదారులు అందుబాటులో లేనియెడల వారి దరఖాస్తులను మండల కేంద్రంలో ఈనెల 18వ తారీకు లోపు అధికారులకు అందజేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో డిటి కృష్ణయ్య, ఆర్ఐ నరసింహారావు, సిబ్బంది వేణుగోపాల్, వెంకట్, చాంద్మియా, కవిత, యాకూబ్ పాషా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయండి

**- కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్**

కామేపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో రైతు లు, ప్రజలు విరివిగా పాల్గొని విజయవం తం చేయాలని తాసిల్దార్ సిహెచ్ సుధాక ర్ మంగళవారం కోరారు.భూ సమస్యల పరిష్కారం కొరకు, భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్ర భుత్వ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సు లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈనెల 4న ఊట్కూర్,లాల్య తండా, 5న జోగ్గూడెం, రుక్కి తండా, 6న కామేపల్లి, గోవిందాల, 9న రామకృష్ణాపురం, పొన్నెకల్లు, 10న తాళ్లగూడెం, బర్లగూడెం,11న పాతలింగాల,పింజర మడుగు,12న కొత్త లింగాల, టేకుల తండా,13న ముచ్చర్ల, నెమలిపురి, 16న సాతానిగూడెం, కొమ్మినేపల్లి, 17న బాసిత్ నగర్, జాస్తిపల్లి, 18న జగన్నాథ్ తండా, కెప్టెన్ బంజర పంచాయతీలలో రెవెన్యూ సదస్సులను పంచాయతీ కార్యా లయాల్లో ఉదయం 9 గంటల నుండి సా యంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న ట్లు తాసిల్దార్ సుధాకర్ వెల్లడించారు.

## నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి..

కూసుమంచి, జూన్ 3 (ప్రభాతవార్త) :



నాణ్యమైన విత్తనాలతోనే అధికదిగుబడి సాధ్యమని కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త ఫణిశ్రీ అన్నారు. మంగళవారం కూసుమంచి రైతు వేదికలో "నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాస్త్రవేత్త ఫణి శ్రీ మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు చొప్పున ఎంపిక చేసిన రైతులకు వరిలో డబ్ల్యూజీఎల్44 సిద్ధి రకం, పెసరలో ఎంజీజీ 285 రకం విత్తనాన్ని పంపిణీ చేయడం జరిగిందని, ఆయా రైతులు ఈ విత్తనాలను సాగు చేసి పండిన ఉత్పత్తిని తిరిగి తమ గ్రామాలలో రైతులకు విత్తనంగా సరఫరా చేయాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి వాణి మాట్లాడుతూ ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినప్పుడు దిగుబడి కనీసం 10 నుండి 15శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, ఒకసారి వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా విత్తనాన్ని సేకరించి, మేలైన సాగు యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే అదే విత్తనాలను రెండు మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విత్తనాలు తీసుకున్నటువంటి రైతులకు విత్తనోత్పత్తిపై అవసరమైన సలహాలు సూచనలు వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8 క్లస్టర్ల ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి మందిరానికి రూ.లక్ష విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి మంగళవారం రూ. లక్ష విరాళం సమకూరింది. చెరుకూరి సత్యవాణి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు బాబా వారి అన్నప్రసాద సత్రం ముందు వెయ్యదలచిన షెడ్డు నిర్మాణంకు ఈ విరాళం అందించి నట్లు ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి గొర్ల వెంకటేశ్వర్రావు ప్రధాన అర్చకులు శ్రీరామ్ శర్మ, బొల్లా సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడిన ట్రాక్టర్లపై కేసు నమోదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ను, తరలించేందుకు పాల్పడిన మరొక మూడు ట్రాక్టర్లపై మంగళవారం దుమ్ముగూడెం పోలీసు స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... నమ్మదగిన సమాచారంతో సీతారాంపురం, రేగుబల్లి గ్రామాలకు చెందిన నాలుగు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుకను తరలించేందుకు పాల్పడిన క్రమంగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది ట్రాక్టర్లను పోలీసు స్టేషన్కు తరలించారు. ఈ మేరకు పోలీసు అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## కెవిఎల్ వర్ధంతిని జయప్రదం చేయండి



నేలకొండపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త) :

ఈనెల 4వ తేదీన నేలకొండపల్లి లోనిపాత బస్టాండ్ సెంటర్ నందు జరుగనున్న పిడిఎస్ యు జిల్లా నాయకులు అమరజీవి కొలికపొంగు వెంకటేశ్వర్లు (కెవిఎల్) 41 వ వర్ధంతిని . జయప్రదం చేయాలని కోరుతూ .మంగళవారం నేలకొండపల్లి లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కరపత్రాలు ఆవిష్కరించి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేలకొండపల్లి, ముదిగొండ మండలాల సీనియర్ నాయకులు పగిడి కత్తుల వెంకటేశ్వర్లు, పగిడి కత్తుల నాగేశ్వరరావు, పగిడి కత్తుల రామదాసు, పగిడికత్తుల రాములు, పగిడి కత్తుల సుధాకర్, పగిడికత్తుల శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్కు, కన్నీటి వీడ్కోలు...

**- అంతిమ యాత్రలో పాల్గొన్న స్థానిక నాయకులు**

తిరుమలాయపాలెం, జూన్ 03(ప్రభాతవార్త):



తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త పల్లి వెంకటేష్ అనారోగ్యంతో మరణించగా, ఆయన అంత్యక్రియలు మంగళవారం జరిగాయి. అంతిమ యాత్ర కన్నీటి వీడ్కోలు నడుమ హస్నాబాద్ గ్రామంలో నిర్వహించారు. బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడి కొత్త వెంకన్న ( పాల వెంకన్న) బందారు సత్తిరెడ్డి,



మోటపోతుల శ్రీని, కొవ్వూరి సత్తిరెడ్డి, బందారు పాపిరెడ్డి, పల్లి నాగేశ్వరావు, పల్లి వినోద్, పలువురు భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తన ప్రాణ స్నేహితుడైన వెంకటేష్ చిన్న వయసులోనే మరణించడంతో కంటతడి పెట్టారు. పార్థివ దేహానికి నివాళులు అర్పించిన అంతిమ యాత్రలో పాల్గొని హస్నాబాద్ గ్రామ స్మశాన వాటిక వరకు పాడే మోసి భావోద్వేగానికి గురయ్యారు. తనకు ఇష్టమైన తెలంగాణ ఆవిర్భం రోజే మరణించడంతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

కారేపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త):

కారేపల్లి గేట్ లైన్ ఉంటది సింగరేణి మండలం సింగరేణి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీలో మంగళవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు.కాంగ్రెస్ నాయకులు,గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి పాలనలో నిరుపేదలైన 12 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ



చేశామన్నారు. అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పలు పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధిని కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రమాద హెచ్చరికలు గ్రామ స్థాయి వరకు త్వరగా చేరుకునేలా చర్యలు**

**ప్రతి గ్రామంలో వల్నరబుల్ ప్రాంతాలు, రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తించాలి**

**ప్రతి మండలంలో గజ ఈతగాళ్ల జాబితా సిద్ధం**

**జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ సమావేశం లో జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జూన్ 03, ప్రభాతవార్త :**

విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి) సమావేశంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎన్డిఆర్ఎఫ్ బృందంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సంవత్సరం వరదల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను ఎంపీడీఓలు మండలాల వారీగా, పట్టణాలు, నగరాలలో మున్సిపల్ కమీషనర్లు గుర్తించి అక్కడ ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులు పరిశీలించి రిపోర్ట్ అందించాలని తెలిపారు. జూన్ 15 నుంచి మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, నదీ ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. వర్షాల ఉధృతి వివరాలు సేకరించి వాటి ఆధారంగా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని అన్నారు. వరద ఉధృతి మేరకు ముఖ్య ప్రణాళిక అధికారి ఇచ్చే హెచ్చరిక ప్రకారం ప్రభావిత మయ్యే సంబంధిత ప్రాంతాల అధికారులు అప్రమత్తం కావాలని, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షి త ప్రాంతాలకు వెంటనే తరలించేందుకు పకడ్బందీ వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాద హెచ్చరికలు ఎప్పటికప్పుడు గ్రామ స్థాయికి చేరుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆపద మిత్రలు గ్రామ గ్రూపులలో ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 300 మంది ఆపద మిత్రలకు విపత్తు నిర్వహణ నిమిత్తం 12 రోజుల పాటు శిక్షణ అందించామని, వీరి సహకారంతో ప్రజలకు సహాయ కార్యక్రమాలు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో విపత్తు నిర్వహణ మేనేజ్మెంట్ ప్రణాళిక రూపకల్పనపై ఆపద మిత్రలు, అంగన్వాడి, ఆశా, పంచాయతి కార్యదర్శి, విద్యుత్, నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయ సమావేశం గురువారం నాడు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం నాడు గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, కూలిపోవడానికి దగ్గరగా ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తించి, అక్కడ అవసరమైన బాత్ రూమ్ మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు అవసరం ఉంటే కలెక్టరేట్ ద్వారా కాంటాక్ట్ చేయడం జరుగుతుందని, వరదల పరిస్థితులను కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షి స్తూ సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం వారీగా గజ ఈత గాళ్లను మత్స్యశాఖ అధికారి గుర్తించాలని, ఆ వివరాలను గ్రామ స్థాయికి వాట్సాప్ గ్రూపుల ద్వారా చేర వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పట్టణ పరిధిలో మున్సిపాలిటీలు విపత్తు నిర్వహణకు అవసరమైన బోటు, ఇతర సేఫ్టీ పరికరాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖకు అవసరమైన పరికరాలు ముందస్తుగానే పెట్టుకోవాలని, వైద్య శాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి వరదల సమయంలో ఎటువంటి అంతరాయాలు వస్తాయో, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. జూన్ 15 నుంచి జిల్లాలో నీటి వనరుల స్థితిగతుల వివరాలు కూడా ఎప్పటి కప్పుడు అందించాలని, చెరువులకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విపత్తులను దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన శాఖ పరిధిలో సిబ్బంది హెడ్ క్వార్టర్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వల్నరబుల్ ప్రాంతాల్లోనీ ఇండ్లకు ముందస్తుగా జిప్ లాక్ బ్యాగ్ అందించి ముఖ్యమైన సర్టిఫికెట్, కాగితాలు, డబ్బులు, నగలు అందులో భద్రపర్చుకొనే విధంగా తెలియజేయాలని అన్నారు. ప్రతి ఆపద మిత్రకు అవసరమైన సేఫ్టీ లైఫ్ జాకెట్ అందుబాటులో పెట్టాలని కలెక్టర్ సూచించారు. వరదల సమయంలో ఉపయోగపడే విధంగా అవసరమైన లైఫ్ జాకెట్ స్టాక్ ఏర్పాటు చేసుకోవాలని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ పని చేయాలని, 1077 నెంబర్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ లో పనిచేసే సిబ్బందికి షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించాలని అన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలకు తక్షణ స్పందన, సహాయం రెవిన్యూ శాఖ నుంచి వస్తుందని, అత్యవసర ఎమర్జెన్సీ పరిస్థితులలో ప్రజల ప్రాణాల సంరక్షణకు పోలీసు అధికారులు సైతం పూర్తి స్థాయిలో కృషి చేస్తారని అన్నారు. పోలీస్ అధికారులు ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదల, ఇతర విపత్తుల సమయంలో నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సమయంలో తప్పుడు కమ్యూనికేషన్ జరగకుండా జాగ్రత్త వహించాలని, లోతట్టు ప్రాంతాల్లో ఎంత మంది ప్రజలు నివసిస్తున్నారు ముందుగా గుర్తించాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 12 డివిజన్ లను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి అక్కడ నష్ట నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి వార్డు లో 20 మంది వాలంటీర్లను గుర్తించి విపత్తు నిర్వహణ శిక్షణ అందించామని అన్నారు. రిలీఫ్ సెంటర్లను గుర్తించి అక్కడ అవసరమైన మౌలిక పరిస్థితులు కల్పిస్తున్నామని, డివిజన్ వారీగా అందుబాటులో ఉన్న గజ ఈతగాళ్ల జాబితా సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు. నగరంలో ప్రమాదంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ల తొలగింపుకు చర్యలు చేపట్టామని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గురువారం మండల/మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించే సమావేశంలో వల్నరబుల్ గ్రామాల సంఖ్య ఆధారంగా అవసరమైన లైఫ్ జాకెట్ వివరాలు, ప్రతి మండలంలో ఏర్పాటు చేసే రిలీఫ్ సెంటర్ జాబితా వివరాలను అందించాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వల్నరబుల్ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, పశువులకు సంబంధించి కూడా వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి వాటిని సురక్షి తంగా తరలించేందుకు గల అవకాశాలపై రిపోర్ట్ తయారు చేయాలని అన్నారు.

విపత్తు సమయంలో ఎలా వ్యవహరించా లి, ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, విపత్తు జరిగినప్పుడు ఎలా రెస్పాండ్ కావాలి అనే విషయమై ముందస్తుగా కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు, సంబంధిత అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు, అలాగే విపత్తు సమయంలో తాము ఎలా సహాయ పడతామో అనే అంశాలపై ఎన్డిఆర్ఎఫ్ బృందం ఇన్స్పెక్టర్ గౌతమ్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ , జడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఎన్డిఆర్ఎఫ్ బృందం ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె.జనార్ధన్, పాల్గొన్నారు

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే సాధ్యం..

**- ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలి..**

**- బడిబాట కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం, జూన్ 3 – ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డి. ఓ.సి, కార్యాలయం లో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 6 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడిఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు. మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవా లన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. బడిబాట కార్యక్రమంలో అధికా రులు ప్రభుత్వ పాఠశాలలకు ఎవరైతే పిల్లలను పంపించడానికి ఇష్టపడటం లేదో దానికి గల కారణాలను నమోదు చేయా లన్నారు. ప్రతి ప్రధానోపా ధ్యాయులు గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు అందించే నాణ్యమైన విద్య గురించి వారికి అవగాహన కల్పించి తల్లిదండ్రుల యొక్క డబ్బు వృధా కాకుండా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా రానున్న రెండు వారాల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి వాటికి తగిన మరమ్మతులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రానున్న ఐదు రోజుల్లో ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి అన్ని పాఠశాలలకు అందించాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన వైద్య సదుపాయాలు మరియు పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఉల్లాసం యాప్ ద్వారా 15 సంవత్సరాల కంటే పైబడిన వయస్సు వారిలో నిరక్షరాశులను గుర్తించి వారికి అభ్యాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 100 అక్షరాస్యత సాధించే విధంగా తగిన ప్రణాళికలు రూపొందిం చాలన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహనలో భాగంగా, పాఠశాలల్లోని ఎకో క్లబ్స్ ఆధ్వర్యంలో, సీడ్ బ్యాంకు ద్వారా విత్తనాలు ఎక్కువగా సేకరించిన పాఠశాలలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో 100 ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో తులసి, చింత, ఉసిరి, వెలగ, మునగ మరియు కరివేపాకు చెట్లు విస్తృతంగా నాటాలన్నారు. జిలా వ్యాప్తంగా అజోల్ల, బయోచార్, కంపోస్ట్ ఎరువుల తయారీ, ఇంకుడు గుంతల నిర్మాణం, ఫామ్ పౌండ్స్ నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పి. పి.టి లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మెప్మా పీడీ రాజేష్, జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఏపీఎంలు మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.